RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 251, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 16 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలి

## రంగంలోకి గులాబీ బాస్.. గేరు మార్చనున్న కారు

- ప్రజా ఉద్యమానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలి
- నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా చేస్తోంది
- తెలంగాణకు సాగునీటి విషయంలో బీజేపీ కూడా అన్యాయం చేస్తుంది



హైదరాబాద్: ప్రజా ఉద్యమానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. ప్రత్యక్షంగా గులాబీ బాస్ కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ నెల 19న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ భేటీ కానుంది. పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సంయుక్త సమావేశం జరగనుంది. నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా చేస్తోందని బీఆర్ఎస్ మండిపడుతోంది. తెలంగాణకు సాగునీటి విషయంలో బీజేపీ కూడా అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. ఏపీ ప్రభుత్వం జలదోపిడీకి బీజేపీ సహకరిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఎదుర్కొంటామని బీజేపీ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలని కేసీఆర్ భావిస్తున్నారు. బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఈ నెల 19న మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ భేటీలో బీఆర్ఎస్ శాసనసభా పక్షంతోపాటు మిగతా.. 2లో

## 37 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని

# చరిత్రాత్మక పర్యటన!

- మూడు దేశాల పర్యటనలో భాగంగా జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో ప్రధానికి స్వయంగా స్వాగతం పలికిన జోర్డాన్ ప్రధాని
- ఇరు దేశాల దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన
- ఉగ్రవాద నిర్మూలన, వాణిజ్య సహకారంపై కీలక చర్చలు



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల విదేశీ పర్యటనను సోమవారం ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలి మజిలీగా జోర్డాన్‌లోని అమ్మాన్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ మిగతా.. 2లో



# విపశ్యనపై వ్యాఖ్యలు.. కేజ్రీవాల్, సీఎం రేఖా గుప్తా మధ్య మాటల యుద్ధం

- విపశ్యనపై ఢిల్లీ సీఎం వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరడంతో రాజకీయాలు వేడెక్కాయి. ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విపశ్యన ధ్యానంపై ఢిల్లీ సీఎం రేఖా గుప్తా చేసిన వ్యంగ్యాస్త్రాలు వివాదానికి మిగతా.. 2లో

# చైనా పార్టులు వద్దు..

## రూ.5,000 కోట్లతో స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

- ★ భారీగా దేశీయ డ్రోన్లను సమకూర్చుకోనున్న సైన్యం
- ★ కామికేజ్, నిఘా, సుదూర లక్ష్య ఛేదన డ్రోన్ల సమీకరణ
- ★ జామింగ్, స్పూఫింగ్‌ను తట్టుకునేలా ప్రత్యేక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యం



ఢిల్లీ: భారత సైన్యం తన సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో, సుమారు రూ.5,000 కోట్ల విలువైన పూర్తి దేశీయ డ్రోన్ల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చేందుకు మిగతా.. 2లో



# ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

- రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు సహకరించాలని విజ్ఞప్తి
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మద్దతు కోరిన లోకేశ్
- ఏపీలో ఏఐ మిషన్ వేగవంతానికి సాయంపై కీలక చర్చ
- లోకేశ్ వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. మిగతా.. 2లో



# "వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు"...

మంత్రి నారా లోకే పోస్టుతో సర్వత్రా ఆసక్తి

- మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర సోషల్ మీడియా పోస్ట్
- ఈ నెలలో వైజాగ్‌కు ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారంటూ వెల్లడి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది. "వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?" అంటూ లోకేశ్ తన మిగతా.. 2లో

## మళ్లీ దూసుకుపోతున్న బంగారం ధరలు...

# 10 గ్రాములు ఎంతంటే...!

హైదరాబాద్‌లో రూ.1.37 లక్షలు దాటిన తులం బంగారం



22 క్యారెట్ల బంగారం ధర రూ.1.25 లక్షలకు చేరిక

కిలో వెండి ధర రూ.1.96 లక్షలు దాటింది

# వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ

- ★ రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైనే సంతకాలు చేకరణ
- ★ ప్రత్యేక బాక్సుల్లో భద్రపరిచి తాడేపల్లిలోని ప్రధాన కార్యాలయానికి తరలింపు
- ★ రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్‌కు నివేదించి.. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలన్నదే వైఎస్ జగన్ అభిమతం.




అమరావతి: చంద్రబాబు సర్కార్ తీసుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.. ప్రజా పోరాటంగా మారిన తీరు యావత్ దేశాన్నే ఆశ్చర్యపరుస్తోంది. వైఎస్సార్‌సీపీ ఈ ఉద్యమాన్ని "ప్రజా గళం"గా మిగతా.. 2లో



# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

- జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు
- గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత
- కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం

హైదరాబాద్: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా మిగతా.. 2లో



# శబరిమలకు పోటెత్తిన భక్తులు..

- 25 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య
- ఈ మండల యాత్రా సీజన్‌లో 25 లక్షలు దాటిన శబరిమల యాత్రికుల సంఖ్య

అమరావతిం శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రస్తుత మండల యాత్రా సీజన్‌లో స్వామివారిని దర్శించుకున్న యాత్రికుల సంఖ్య ఇప్పటికే 25 లక్షలు దాటింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల అని అధికారులు తెలిపారు. రద్దీ పెరిగినప్పటికీ, పటిష్ఠమైన ఏర్పాట్ల కారణంగా దర్శనాలు సజావుగా సాగుతున్నాయని శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్, ఏడీజీపీ ఎస్. శ్రీజిత్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గతేడాది ఈ సమయానికి

మిగతా.. 2లో

## హిమాలయాల్లో 60 ఏళ్లుగా అమెరికా అణుపరికరం... ఇప్పటికీ వీడని మిస్టరీ!



- చైనాపై గూఢచర్యానికి నందాదేవిపై అణు పరికరం ఏర్పాటుకు యత్నం
- భారీ మంచు తుపాను కారణంగా మిషన్‌ను మధ్యలోనే నిలిపివేసిన వైనం

2లో

## అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు కాలం చెల్లిందని పల్లె ప్రజలు ఓటుతో తేల్చిచెప్పారు: కేటీఆర్



- రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ హర్షం
- రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- గ్యారెంటీల అమలులో వైఫల్యమే కాంగ్రెస్ ఓటమికి కారణమన్న కేటీఆర్

2లో

# ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని '%వీవత్% స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు. ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

# శబరిమలకు పోటెత్తిన భక్తులు..

మొదటి పేజి తరువాయి

గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య 25 లక్షలు దాటిందని ఆయన తెలిపారు. యాత్ర ప్రారంభమైన తొలి రోజుల్లో అధిక రద్దీ కనిపించినా, సకాలంలో తీసుకున్న చర్యలతో పరిస్థితిని అదుపులోకి తెచ్చామన్నారు. వర్చువల్ క్యూ పాసులలో కేటాయించిన తేదీల్లో కాకుండా వేరే రోజుల్లో భక్తులు రావడమే ప్రాథమికంగా రద్దీకి కారణమని ఆయన స్పష్టం చేశారు. కేటాయించిన తేదీల్లోనే వస్తే అందరికీ సౌకర్యవంతంగా దర్శనం లభిస్తుందని సూచించారు. ఈ సీజన్‌లో వారాంతాల్లో కంటే పనిదినాల్లోనే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటోందని శ్రీజిత్ పేర్కొన్నారు. ఈ నెల చివరి నాటికి రద్దీ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. పెరగనున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, అందరికీ సులభంగా దర్శనం కల్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. కాగా, ఈ నెల 27న జరిగే మండల పూజతో దాదాపు రెండు నెలల పాటు సాగే వార్షిక యాత్రలో మొదటి దశ ముగియనుంది.

# "వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు"...

మొదటి పేజి తరువాయి

సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే.

# విపశ్యనపై వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ సీఎం రేఖా గుప్తా చేసిన వ్యంగ్యాస్త్రాలు వివాదానికి దారితీశాయి. తనను విమర్శించడానికి బుద్ధుడు బోధించిన పవిత్రమైన విపశ్యన ధ్యానాన్ని ఎగతాళి చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని కేజ్రీవాల్ హితవు పలికారు. గతవారం జరిగిన ఓ కార్యక్రమంలో రేఖా గుప్తా మాట్లాడుతూ.. "మేము ఢిల్లీలోనే ఉంటూ కాలుష్య సమస్యకు పరిష్కారాలు వెతుకుతున్నాం. ఆరు నెలలకోసారి ఢిల్లీని గాలికి వదిలేసి, దగ్గు తగ్గించుకోవడానికి విపశ్యనకు పారిపోయే వాళ్లలాంటి వాళ్లం కాదు" అని కేజ్రీవాల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "మీకు నాపై రాజకీయ శత్రుత్వం ఉండొచ్చు. కానీ, గౌతమ బుద్ధుడు బోధించిన పవిత్రమైన విపశ్యన ధ్యానాన్ని ఈ విధంగా అవహేళన చేయడం మీకు తగదు" అని పేర్కొన్నారు. విపశ్యనకు వెళ్లడం పారిపోవడం కాదని, అది అదృష్టవంతులకు మాత్రమే లభించే గొప్ప అవకాశమని, ప్రశాంతతను ఇస్తుందని ఆయన అన్నారు. మరోవైపు ఢిల్లీలో కాలుష్యం తీవ్రస్థాయికి చేరి, ఏక్యూఐ 461గా నమోదైనట్టు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ.. పంజాబ్, హర్యానాలలో పంట వ్యర్థాలను తగలబెట్టడం ఆగిపోయినా కాలుష్యం తగ్గలేదని, ముఖ్యమంత్రికి ఏక్యూఐని ఎలా పలకాలో కూడా తెలియదని విమర్శించారు. అయితే, బీజేపీ నేతలు దీనిని ఖండించారు. ఉత్తర భారతదేశంలో ఏర్పడిన వాతావరణ మార్పుల (వెస్టర్న్ డిస్టర్బెన్స్) వల్లే గాలి కదలికలు ఆగిపోయి కాలుష్యం పెరిగిందని, దీనికి స్థానిక కారణాలు లేవని ఢిల్లీ బీజేపీ ప్రతినిధి ప్రవీణ్ శంకర్ కపూర్ వివరణ ఇచ్చారు.

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

హైదరాబాద్: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో 'ఆస్క్ కవిత' పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్.. "మీ కొత్త పార్టీ పేరు ఏంటి?" అని ప్రశ్నించగా, "ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

## వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ

# 'ఇది కదా ప్రజా ఉద్యమం అంటే..!'

మొదటి పేజి తరువాయి

వైఎస్సార్‌సీపీ ఈ ఉద్యమాన్ని "ప్రజా గళం"గా అభివర్ణించడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. అందుకు కారణం.. విద్యార్థులు, యువత, మేధావులు, వైద్య వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొనడమే!.. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంకల్పానికి.. అదే సమయంలో వైద్య విద్య అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నమూ చేశారు. తాను అధికారంలో ఉండగానే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించారు కూడా. అయితే.. చంద్రబాబు ప్రభుత్వం ఆ క్రెడిట్‌ను నాశనం చేయాలని బలంగా నిర్ణయించుకుంది. స్వతహాగానే పెత్తందారు పోకడ ఉన్న చంద్రబాబు.. పీపీపీ పేరిట లక్షల కోట్ల విలువైన ఆ ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే ఉద్దేశపూర్వకంగానే నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. దీంతో ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఆ వ్యతిరేకతను చూపించేలా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలని వైఎస్ జగన్ భావించారు. ఒక పోరాటం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఇందులో భాగంగానే.. కోటి సంతకాల సేకరణ ఉద్యమం "రచ్చబండ" కార్యక్రమం నుంచి మొదలైంది. నియోజకవర్గాల నుంచి ఇవాళ జిల్లా కేంద్రాలు దాటింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైనే సంతకాలు సేకరించింది.. వాటిని ప్రత్యేక బాక్సుల్లో భద్రపరిచి తాడేపల్లిలోని ప్రధాన కార్యాలయానికి తరలించింది. వీటిని రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్‌కు నివేదించి.. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలన్నదే వైఎస్ జగన్ అభిమతం.

**రచ్చబండతో షురూ..**

అక్టోబర్‌లో వైఎస్సార్‌సీపీ "రచ్చబండ" పేరుతో ప్రజల మధ్యకు వెళ్లి సంతకాల సేకరణ ప్రారంభించింది. చంద్రబాబు ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. విద్యార్థులు, యువత, మేధావులు, వైద్య వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేశారు.

**తుపాను ఆపలేకపోయింది!**

లక్షల కోటి సంతకాలు. ఆ సమయంలోనే తుపాను, వర్షాలు వచ్చాయి. దీంతో ఈ కార్యక్రమం ఫ్లాప్ అవుతుందని కూటమి సర్కార్ సంతోషించింది. కానీ, ప్రభుత్వ వ్యతిరేక ప్రజాభిప్రాయ సేకరణ ఏ దశలోనూ ఆగిపోలేదు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జనం సంతకాలు చేస్తూనే వచ్చారు. ఆపై ఈ ప్రజా ఉద్యమం నవంబర్‌లో రెట్టింపు ఉత్సాహంతో సాగింది. ప్రతి నియోజకవర్గంలోనూ సంతకాల సేకరణ ఉద్యమంగా సాగింది. అటుపై సంతకాల బాక్సులు సేకరించింది. నియోజకవర్గాల నుంచి ర్యాలీగా జిల్లా కేంద్రాలకు తరలించారు. ఆ ర్యాలీలకు అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడాన్ని నిరసించాలంటూ ఆ ర్యాలీల్లో నినాదాలు చేశారు. డిసెంబర్ మొదటి వారం కల్లా అన్ని నియోజకవర్గాల నుంచి ఆ బాక్సులను భద్రంగా జిల్లా కేంద్రాల్లోని పార్టీ ఆఫీసులకు తరలించారు. అక్కడి నుంచి ఇవాళ ర్యాలీగా తాడేపల్లికి తరలించారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఈ ఉద్యమం.. తమ ఆరోగ్యం, విద్యా హక్కుల పరిరక్షణ కోసమని జనం అర్థం చేసుకున్నారు. అందుకే ఇవాళ్టి(సోమవారం) ర్యాలీలో పార్టీ శ్రేణులకు పోటీగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం వల్లే ఇది ఒక విశాలమైన ఇప్పుడు ప్రజా ఉద్యమంగా నిలిచి దేశం దృష్టిని ఆకర్షించగలిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలి

మొదటి పేజి తరువాయి

ఈ భేటీలో బీఆర్ఎస్ శాసనసభా పక్షంతోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గం పాల్గొంటుంది. తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు నిర్మించే ప్రజా ఉద్యమంపై విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చించాలని పార్టీ నిర్ణయించింది. నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మౌనం వహించకుండా ప్రత్యక్ష పోరాటానికి దిగాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఉద్యమ నిర్మాణానికి అనుసరించాల్సిన కార్యాచరణపై సమావేశంలో కీలక నిర్ణయాలు ఉంటాయని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

## చైనా పార్టులు వద్దు.. రూ.5,000 కోట్లతో

# స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

మొదటి పేజి తరువాయి

శత్రు దేశాల నుంచి ఎదురయ్యే జామింగ్, స్పూఫింగ్ వంటి ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా రూపొందించారు. గతంలో పాకిస్థాన్, ఉగ్రవాద సంస్థలపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఈ డ్రోన్ల కోసం కఠినమైన పరీక్షలు నిర్వహించింది. అత్యవసర కొనుగోలు నిబంధనల కింద ఈ ప్రక్రియను చేపడుతుండగా, కేవలం దేశీయ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ఈ డ్రోన్లలో చైనాకు చెందిన విడిభాగాలు ఏమాత్రం ఉండకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. ది ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం, సైన్యం మూడు రకాల అవసరాల కోసం ఈ డ్రోన్లను సమకూర్చుకోనుంది. వీటిలో తక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించే కామికేజ్ లేదా లోయిటరింగ్ డ్రోన్లు, సుదూర లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేసి తిరిగి వెనక్కి రాగల ప్రెసిషన్ డ్రోన్లు, నిఘా కోసం ఉపయోగించే యూఏవీలు ఉన్నాయి. ఈ డ్రోన్ల ఎంపిక కోసం భారత సైన్యం ప్రత్యేకంగా ఒక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెస్టింగ్ జోన్‌ను ఏర్పాటు చేసింది. ప్రయోగం మొదలైనప్పటి నుంచే తీవ్రమైన జామింగ్ పరిస్థితులను సృష్టించి వాటి పనితీరును పరీక్షించింది. అలాగే, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో కూడా ఇవి ఎంత సమర్థవంతంగా పనిచేస్తాయో పరిశీలించింది. ఈ పరీక్షల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, సుమారు రూ.500 కోట్ల విలువైన లోయిటరింగ్ మ్యూనిషన్స్ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ భారీ కొనుగోలుతో భవిష్యత్ యుద్ధాల్లో భారత సైన్యం నిఘా, దాడి సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి.

## 37 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని

# చరిత్రాత్మక పర్యటన!

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ స్వయంగా మోదీకి స్వాగతం పలికి ప్రత్యేక గౌరవం కల్పించారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా జోర్డాన్ తర్వాత ఇథియోపియా, ఒమన్ దేశాలను సందర్శించనున్నారు. భారత్–జోర్డాన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యత సంతరించుకుంది. 37 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధాని ఒకరు జోర్డాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. తన రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇబ్న్ అల్ హుస్సేన్‌తో సమావేశమై ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే, ప్రధాని జాఫర్ హసన్, యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లాతోనూ భేటీ కానున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడిని జోర్డాన్ రాజు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో తిరస్కరించాలని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి. జోర్డాన్‌కు భారత్ మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కాగా, ద్వైపాక్షిక వాణిజ్యం 2.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ముఖ్యంగా, భారతదేశానికి అవసరమైన ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఎరువుల సరఫరాలో జోర్డాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో కూడా సమావేశం కానున్నారు. జోర్డాన్‌లో సుమారు 17,500 మంది భారతీయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇటీవల అమ్మాన్–ముంబై మధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం కావడం ఇరు దేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసింది.

# హిమాలయాల్లో 60 ఏళ్లుగా అమెరికా అణుపరికరం...

ఢిల్లీ: ప్రచ్ఛన్న యుద్ధం తారాస్థాయిలో ఉన్న సమయంలో 1965లో, చైనా అణుబాంబు పరీక్షలు నిర్వహిస్తున్న సమయమది. వారి క్షిపణి ప్రయోగాలపై గూఢచర్యం చేసేందుకు అమెరికా సీఐఏ, భారత ప్రభుత్వంతో కలిసి ఒక అత్యంత రహస్య మిషన్‌కు శ్రీకారం చుట్టింది. హిమాలయాల్లోని నందాదేవి శిఖరంపై అణు ఇంధనంతో పనిచేసే ఒక యాంటెనాని అమర్చడమే ఆ మిషన్ లక్ష్యం. అయితే, ఆ మిషన్ ఘోరంగా విఫలమై, గంగానదికి ఇప్పటికీ ముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర పరికరాన్ని అక్కడే వదిలేయాల్సి వచ్చింది. అమెరికన్, భారత పర్వతారోహకులతో కూడిన బృందం 13 కిలోల బరువున్న ప్లుటోనియం జనరేటర్ , యాంటెనా, కేబుళ్లతో నందాదేవి శిఖరాన్ని అధిరోహించడం ప్రారంభించింది. శిఖరానికి అత్యంత సమీపంలోకి చేరుకున్న సమయంలో, అకస్మాత్తుగా భయంకరమైన మంచు తుపాను వారిని చుట్టుముట్టింది. కింది బేస్ క్యాంప్ నుంచి మిషన్‌కు నాయకత్వం వహిస్తున్న కెప్టెన్ ఎం.ఎస్. కోహ్లి, వారి ప్రాణాలకు ముప్పు ఉందని గ్రహించి, వెంటనే వెనక్కి తిరిగి రావాలని ఆదేశించారు. "పరికరాన్ని భద్రంగా అక్కడే దాచిపెట్టి, ప్రాణాలతో తిరిగి రండి" అని రేడియోలో సందేశం పంపారు. ఆ బృందం తమ ప్రాణాలను కాపాడుకునేందుకు అణు పరికరాన్ని అక్కడే ఒక మంచు శిలపై వదిలేసి కిందకు దిగివచ్చింది. నాగసాకిపై వేసిన బాంబులోని ప్లుటోనియంలో దాదాపు మూడో వంతు ఆ పరికరంలో ఉంది. ఆ తర్వాత అది ఎప్పటికీ కనపడలేదు. మరుసటి ఏడాది వెళ్లి వెతికినా, భారీ హిమపాతం కారణంగా ఆ పరికరంతో పాటు అది ఉన్న మంచు శిల మొత్తం కొట్టుకుపోయింది. ఈ రహస్య మిషన్ 1978లో ఒక పత్రికా కథనం ద్వారా బయటపడే వరకు ప్రపంచానికి తెలియదు. ఈ వార్తతో భారత్‌లో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. గంగానది జలాలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అప్పటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్, భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ రహస్యంగా చర్చించి ఈ వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. ఈ మిషన్‌లో పాల్గొన్న అమెరికన్ పర్వతారోహకుడు జిమ్ మెకార్తీ, ఇప్పటికీ ఆ తప్పును గుర్తుచేసుకుని ఆగ్రహంతో ఊగిపోతారు. "గంగానదికి జన్మనిచ్చే హిమానీనదం వద్ద ప్లుటోనియం వదిలేయడం క్షమించరాని నేరం. గంగపై ఎంతమంది ఆధారపడి ఉన్నారో తెలుసా?" అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యే మరణించిన కెప్టెన్ కోహ్లి కూడా, "సీఐఏ ప్రణాళిక, వారి చర్యలు అన్నీ మూర్ఖమైనవి. అదంతా నా జీవితంలో ఒక చేదు అధ్యాయం" అని గతంలో తన ఆవేదనను వ్యక్తం చేశారు.

# భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..

## నేడు ప్రాజెక్టుకు మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శ్రీకారం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని విజయనగరం జిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ' పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (12–15%), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8 వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 0.5 శాతమే కావడం గమనార్హం. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించనున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్ క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశాన్ని ఏవియేషన్, ఏరోస్పేస్ విద్య, ఆవిష్కరణలలో ప్రపంచస్థాయి లీడర్ గా నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## మళ్లీ దూసుకుపోతున్న బంగారం ధరలు...

# 10 గ్రాములు ఎంతంటే...!

డిల్లీ: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర సోమవారం నాటికి రూ.1,37,430కి చేరి సరికొత్త గరిష్టాన్ని నమోదు చేసింది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,25,850 వద్ద నిలిచింది. బంగారం బాటలోనే వెండి ధర కూడా పరుగులు పెట్టింది. కిలో వెండి ధర రూ.1,96,948కి ఎగబాకింది. దేశీయంగా ధరలు పెరగడానికి అంతర్జాతీయ మార్కెట్‌లోని పరిణామాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,340 డాలర్లకు చేరగా, ఔన్సు వెండి 63 డాలర్ల పైన ట్రేడ్ అవుతోంది. అమెరికా డాలర్ బలహీనపడటం, ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు వంటి అంశాలు విలువైన లోహాల ధరలను ప్రభావితం చేస్తున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. వీటికి తోడు ప్రపంచవ్యాప్తంగా వివిధ కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం, గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లలోకి పెట్టుబడులు పెరగడం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# పోలీసు శాఖలో రూ.1000 కోట్ల ప్రాజెక్టులు సిద్ధం

అమరావతి: ఏపీలో మోడల్ పోలీస్టేషన్ల నిర్మాణం గత ఐదేళ్లలో పూర్తిగా నిలిచిపోయిందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. 2019కి ముందు తమ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మోడల్ పోలీస్టేషన్లనే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తనను అరెస్టు చేసి అలాంటి ఒక స్టేషన్‌లోనే కూర్చోబెట్టారని ఆమె గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ మోడల్ పోలీస్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కళ్యాణం శివ శ్రీనివాస్ (కేకే) బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే రూ.509 కోట్లతో పలు భవన నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. త్వరలోనే రూ.179 కోట్లతో కొత్త నిర్మాణాలు, రూ.412 కోట్లతో గ్రేహౌండ్స్ భవనాల నిర్మాణం ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చేతిలో సుమారు రూ.1000 కోట్ల విలువైన ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయని మంత్రి వివరించారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కార్యాలయాలు లేవని, వాటి నిర్మాణాలపై దృష్టి సారిస్తామన్నారు. కొత్త ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఎండీ రవిప్రకాశ్ నాయకత్వంలో ఈ ప్రాజెక్టులన్నీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ మాట్లాడుతూ... తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్‌లో ఎలాంటి నిర్మాణాలు జరగలేదని విమర్శించారు. హోంమంత్రి, ఉన్నతాధికారుల సహకారంతో రెండేళ్లలోపు నిర్దేశిత పనులన్నీ పూర్తి చేసి, సంస్థకు మరింత మంచి పేరు తీసుకొస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కార్పొరేషన్ ఎండీ రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రంగారెడ్డి జిల్లా చేగూరులోని ప్రఖ్యాత కన్హా శాంతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ అధ్యక్షుడు కమలేశ్ డి పటేల్ (దాజీ) ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, దాజీ ప్రత్యేకంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంపై చంద్రబాబు దాజీతో సమాలోచనలు జరిపారు. కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ చేపడుతున్న కార్యక్రమాల గురించి దాజీ సీఎంకు వివరించారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణం, సుస్థిర వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణ వంటి అంశాలపై జరుగుతున్న కృషిని ఆయన చంద్రబాబుకు తెలిపారు. శాంతి వనంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో 1400 ఎకరాల విస్తీర్ణంలో శ్రీరామచంద్ర మిషన్ ఈ శాంతి వనాన్ని అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌గా ఇది గుర్తింపు పొందింది. 8 లక్షలకు పైగా వృక్ష జాతులతో జీవవైవిధ్య కేంద్రంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇక్కడి హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ లీడర్‌షిప్ ద్వారా 'కౌశలం' పేరుతో యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.

# అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు కాలం చెల్లిందని పల్లె ప్రజలు ఓటుతో తేల్చిచెప్పారు

హైదరాబాద్: రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచక పాలనకు చెంపపెట్టు లాంటివని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో గద్దెనెక్కిందని, ఇప్పుడు ఆ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ... ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో సైతం బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటారని, ఇందుకు కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ వైఫల్యాలే ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని ఉద్ఘాటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయాలు సాధించిందని, కానీ నేడు కాంగ్రెస్ కనీసం సగం పంచాయతీలను కూడా గెలవలేకపోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇది అధికార పార్టీపై పల్లెల్లో పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని వివరించారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే పరిస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అభయహస్తం కాదని, అదొక రిక్త హస్తమని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి రేవంత్ అసమర్థ పాలనలో అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను విడిపించే పోరాటంలో తమకు అండగా నిలుస్తున్న ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటి నిలిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు పార్టీ బంగారు బాటలు వేస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును

# సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్

ఢిల్లీ: జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని ఆయన ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్ కుమార్ పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. అనంతరం ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

మేయర్‌తో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల భేటీ

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎక్స్–అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి కార్పొరేటర్లు మేయర్‌తో భేటీ అయ్యారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఆమెతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ, డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామని అన్నారు. హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజనకు ఆదేశిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది.

# ఇది తమిళనాడు... ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవదు: ముఖ్యమంత్రి స్టాలిన్

తమిళనాడు: "ఇది తమిళనాడు. ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవలేదు. అహంకారం కలిగిన ఏ పార్టీకి ఇక్కడ అవకాశం లేదు. అలాంటి ఏ రాజకీయ శక్తినైనా మేం ప్రతిఘటిస్తాం" అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ లక్ష్యం తమిళనాడు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో స్టాలిన్ పైవిధంగా మాట్లాడారు. తిరువణ్ణామలై జిల్లాలో జరిగిన పార్టీ యూత్ వింగ్ నార్త్ జోన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమిత్ షా లేదా సంఘ పరివార్ తమిళనాడులో విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. ప్రేమతో మా వద్దకు వస్తే ఆలింగనం చేసుకుంటామని, అహంకారంతో వస్తే మాత్రం తలవంచే పరిస్థితి లేదని అన్నారు. బీజేపీని నేరుగా ఎదుర్కొని ఓడిస్తామని వ్యాఖ్యానించారు. బీజేపీ వరుసగా మూడవసారి జాతీయస్థాయిలో అధికారంలోకి వచ్చిన తర్వాత మితవాద శక్తులు దూకుడుగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ శక్తులు ప్రజలను మోసం చేయడానికి తియ్యని అబద్ధాలు చెబుతున్నాయని విమర్శించారు. అలాంటి వారితో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీజేపీ ఎప్పటికీ తమిళనాడులో గెలవదని స్టాలిన్ అన్నారు. అందుకే అమిత్ షా చిరాకు పడుతున్నారని పేర్కొన్నారు. తమిళ భాషను, ప్రజలను రక్షించడంతో పాటు భారతదేశ వైవిధ్య, సమాఖ్య విలువలను కాపాడటం కూడా డీఎంకే బాధ్యత అని అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా సైద్ధాంతిక యుద్ధం చేస్తున్న ఏకైక ప్రాంతీయ పార్టీ డీఎంకే మాత్రమే అన్నారు. గెలవడానికి ఇది బీహార్ కాదని, తమిళనాడు అని వ్యాఖ్యానించారు.

# కోట్లు ఖర్చుపెట్టి ఫొటోలా?... మెస్సీ పర్యటన తీరు బాధించింది

ఢిల్లీ: ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనపై ఒలింపిక్ స్వర్ణ పతక విజేత, ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా తన అసంతృప్తిని, ఆవేదనను వ్యక్తం చేశాడు. ఇటీవల మెస్సీ పర్యటన జరిగిన తీరు తనను తీవ్రంగా బాధించిందని, ఎంతో అసౌకర్యంగా అనిపించిందని బింద్రా సోషల్ మీడియాలో పేర్కొన్నాడు. మెస్సీ పర్యటన సందర్భంగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టింది కేవలం ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయనతో ఫొటోలు దిగేందుకేనా? అని బింద్రా ప్రశ్నించాడు. ఈ డబ్బులో కొంత భాగాన్ని దేశంలో క్రీడల మౌలిక సదుపాయాల కల్పనకు, అట్టడుగు స్థాయి నుంచి యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి వెచ్చించి ఉంటే ఎంతో బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డాడు. "మనం నిజంగా క్రీడా సంస్కృతిని నిర్మిస్తున్నామా? లేక కేవలం విదేశీ దిగ్గజాలను దూరం నుంచి ఆరాధిస్తున్నామా?" అని ప్రశ్నించాడు. అయితే, తన విమర్శ మెస్సీకి ఎంతమాత్రం వ్యతిరేకం కాదని బింద్రా స్పష్టం చేశాడు. ఒక అథ్లెట్‌గా మెస్సీ పట్టుదల, వినయం, గొప్పదనాన్ని తాను ఎంతగానో గౌరవిస్తానని తెలిపాడు. తన ఆవేదన అంతా మన దేశంలో క్రీడల పట్ల ఉన్న దృక్పథం గురించేనని పేర్కొన్నాడు. మెస్సీ పర్యటన ప్రారంభంలోనే గందరగోళం నెలకొనడం, అభిమానులు అతడిని సరిగ్గా చూడలేకపోవడం వంటి సంఘటనలు వివాదానికి దారితీశాయి. ఆ తర్వాత హైదరాబాద్, ముంబైలలో కార్యక్రమాలు సజావుగా సాగినా, ప్రముఖులు మెస్సీతో ఫొటోలు దిగేందుకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం కనిపించింది. ఈ నేపథ్యంలోనే అభినవ్ బింద్రా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## అమెరికాలో గణిత ఉపాధ్యాయులు నేషనల్ బోర్డ్ సర్టిఫికేషన్ సాధించిన - నంబూరి చిరంజీవి

**అభినందనలు తెలిపిన మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)**



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ): వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన ప్రముఖ గణిత ఉపాధ్యాయులు నంబూరి చిరంజీవి అమెరికాలో ఉపాధ్యాయులకు లభించే అత్యున్నతమైన నేషనల్ బోర్డ్ సర్టిఫికేషన్ సాధించడం గర్వకారణమని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. తొలి తెలుగు వ్యక్తిగా, తొలి భారతీయుడిగా ఈ ప్రతిష్ఠాత్మక సర్టిఫికేషన్ పొందడం ద్వారా నంబూరి చిరంజీవి అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వారి ప్రతిభను చాటిచెప్పారని వారు పేర్కొన్నారు. ఈ ఘనత మంగొల్లు గ్రామానికి, వత్సవాయి మండలానికి, జగ్గయ్యపేట నియోజకవర్గానికి మాత్రమే కాకుండా సమస్త తెలుగు సమాజానికి గర్వకారణమని అన్నారు. కష్టపడి చదువు, నిబద్ధతతో పనిచేస్తే ప్రపంచ వేదికపై గుర్తింపు సాధ్యమని నంబూరి చిరంజీవి నిరూపించారని,భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు అందిస్తూ నియోజకవర్గ నాయకులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ): అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని జమ్మిచెట్టు వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. వారి త్యాగఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని, నేటి తరాలు వారి ఆశయాలను స్మరించుకొని సమాజ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చంద్రమౌళేశ్వర స్వామి వారి దేవస్థాన (పెద్ద శివాలయం) చైర్మన్ మహంకాళి జయప్రకాష్, కొప్పు సుధాకర్, బండారు రవి, కొత్తమాసు రామారావు, కర్లపాటి కొండ, చిన్నం ప్రసాదు, మోటమర్రి లక్ష్మి, కంభంపాటి మోహన్,తుగ్గల పురుషోత్తం,చిత్తలూరి చంద్రశేఖర్,శ్రీకాంత్ , పెనుగొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్,డొంకేశ్వర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులుగా గోపు రంజిత్,నక్కల భూమేష్

**ఉత్తర్వులు జారీ చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి**

**పనిచేసే వారికే సముచిత స్థానమని స్పష్టీకరణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్15 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజక వర్గంలోని రెండు మండలాలకు బీఆర్ఎస్ పార్టీ కొత్త అధ్యక్షులను నియమించారు.మాక్లూర్ మండలానికి గోపు రంజిత్,డొంకేశ్వర్ మండలానికి నక్కల భూమేష్ లను బీఆర్ఎస్ మండల అధ్యక్షులుగా నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.మాక్లూర్ మండల పార్టీ అధ్యక్షుడుగా నియమితుడైన గోపు రంజిత్ గుంజిలీ గ్రామానికి చెందిన వారు.పీఏసీఎస్ మాజీ చైర్మన్ అయిన రంజిత్ బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కూడా పార్టీ బలోపేతానికి పాటుపడుతున్నారు. తాజాగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో గుంజిలీ గ్రామ సర్పంచిగా పోటీ చేసిన తన సోదరుడు గోపు గోపీ ని 546 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ద్వారా రంజిత్ పార్టీ పెద్దల దృష్టి నాకర్షించారు.అలాగే డొంకేశ్వర్ మండలం గాదెపల్లి గ్రామానికి చెందిన నక్కల భూమేష్ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న క్రమశిక్షణ కలిగిన సీనియర్ నేతగా గుర్తింపు పొందారు.ఈ నేపథ్యంలో వారిద్దరినీ మండల శాఖల బీఆర్ఎస్ అధ్యక్ష పదవులు వరించాయి.ఇదిలావుండగా గుంజిలీ గ్రామ సర్పంచిగా బీఆర్ఎస్ అభ్యర్థి గోపీని భారీ మెజారిటీతో గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన రంజిత్ ను జీవన్ రెడ్డిఅభినందించారు.కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత గౌరవం లభిస్తుందన్నారు.మాక్లూర్,డొంకేశ్వర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులుగా నియమితులైన రంజిత్,భూమేష్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



## గోకవరం పంచాయతీ సెక్రెటరీగా సూరిబాబు



నేటిశుభోదయ-గోకవరం.: మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ కార్యదర్శి గా వై.సూరిబాబు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గోకవరం ఎంపీడీఓ ఎం గోవింద్ ని మర్యాద పూర్వకంగా కలిసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామ పంచాయతీ నుండి బదిలీపై గోకవరం పంచాయతీ కి రావడం జరిగిందన్నారు.పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా డ్రైన్లు,రోడ్లు,అలాగే తాగునీరు,వీధి లైట్లు,శానిటేషన్, ఇంటి పన్నులు,వాటర్ టెక్స్ లపై దృష్టి సారిస్థానాని తెలిపారు.పంచాయతీని అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన శిరీష గండేపల్లి మండలం డిప్యూటీ ఎంపీడీఓ గా పదోన్నతి పై వెళ్లడం జరిగిందన్నారు.

## నూతన పంచాయతీ కార్యదర్శి సూరిబాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం పంచాయతీ కార్యదర్శి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వై సూరిబాబుని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ గోకవరం పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన యేసిలంక సూరిబాబు ని గోకవరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డు మెంబర్ బత్తుల వెంకన్న బాబు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆది విష్ణు తదితరులు కలిసి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మీకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. గోకవరం గ్రామ అభివృద్ధికి మీ వంతు కృషి మీరు చేస్తే మా వంతు సహాయ సహకారాలు మేము అందిస్తామని గ్రామాభివృద్ధికి కలిసి పని చేద్దామని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల సీతమ్మ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందన తెలియజేసిన - జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట,డిసెంబర్15 (బేతురంగా - నేటి శుభోదయ) జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మల్లెల సీతమ్మ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు మాట్లాడుతూ, మల్లెల సీతమ్మ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. మా దళితుల రిజర్వేషన్ మాకే అవకాశం కల్పించిన సీఎం నారాచంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, పెద్దలు తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యులు తొండపు జనార్ధన్, మా దళిత కుటుంబాల తరపున మమ్మల్ని గుర్తించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ఆమె కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులకు న్యాయమైన ధరలు, మార్కెట్‌లో మెరుగైన వసతులు కల్పించే దిశగా ఆమె ముందడుగు వేయాలని ఆశిస్తూ, దళితులు యొక్క కీర్తి ప్రతిష్టలను నలుమూలల చాటేలా పరిపాలన కొనసాగించాలని, తనకు సహాయ సహకారాలు అందిస్తున్న భర్త మల్లెల కొండ ఆమెకు వెన్నంటూ ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నారని అభినందనలు తెలిపారు

## జగ్గయ్యపేట మార్కెట్ యార్డులో ధాన్యం సేకరణ ప్రక్రియ పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ): జగ్గయ్యపేట పట్టణ మార్కెట్ యార్డులో రైతుల నుంచి జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మల్లెల సీతమ్మ , వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్ , రైతు నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్‌లోని ఏర్పాట్లను సమీక్షించారు ఇటీవల జగ్గయ్యపేట పట్టణ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మల్లెల సీతమ్మ , వైస్ చైర్మన్‌గా అడుసుమల్లి ప్రభాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైతులు తీసుకువచ్చిన ధాన్యం తూకం, తేమ శాతం పరిశీలన, కొనుగోలు విధానం తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తుంచుకుంటుంది. రైతులు పండించిన ప్రతి గింజను న్యాయమైన మద్దతు ధరతో కొనుగోలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. మార్కెట్ యార్డుల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా, వేగవంతంగా ధాన్యం సేకరణ జరగాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. తేమ శాతం, తూకం, చెల్లింపుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించాం. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది" అని అన్నారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి భవాని , గౌరవరం పీఏసీఎస్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, గోపాలకృష్ణ రైతు సేవా సహకార సమితి చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, కృష్ణ ఫార్మర్స్ చైర్మన్ యానాల గోపీచంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇస్లావతు శ్రీను నాయక్, కౌన్సిలర్ తుమ్మల ప్రభాకర్,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, మార్కపుడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం కొణతమాత్మకూరులో పీఏసీఎస్ రుణ పంపిణీ కార్యక్రమం

**పీఏసీఎస్ రుణ పత్రాలు అందజేసిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ): జగ్గయ్యపేట నియోజకవర్గం, నందిగామ మండలం, కొణతమాత్మకూరు గ్రామంలో పీఏసీఎస్ సహకార సంఘ సభ్యులకు రుణ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరై, అర్హులైన రైతులకు రుణ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమానికి ముందు అమరజీవి పొట్టి శ్రీరాములు, భారత ఐక్యత శిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు వారి వ్యవసాయాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. రైతులు రుణాలను సకాలంలో వినియోగించి, సమృద్ధిగా పంటలు పండించి ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. అలాగే రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు, ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి రైతు సహకార సంఘాలను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ పథకాల ద్వారా లభిస్తున్న ప్రయోజనాలను పూర్తిగా పొందాలని సూచించారు. వ్యవసాయం అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, రైతుల అభ్యున్నతికి తమవంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొనతమాత్మకూరు సొసైటీ చైర్మన్ చెరుకూరి సాంబశివరావు,కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ మన్నే కళావతి, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, సొసైటీ పాలకవర్గ సభ్యులు దగ్గుపాటి నిర్మల, కాంబోజి కొండ,చెరుకూరి హైమారావు,జవ్వాజి భాస్కరరావు, గింజుపల్లి శ్రీనివాసరావు, చిట్లూరి మౌలేశ్వర రావు, మేడ రాధాకృష్ణమూర్తి, వేజెండ్ల రవీంద్రబాబు, కేశగాని వెంకన్న, కోవెలమూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి వెంకటేశ్వరరావు, మన్నేపల్లి వినయ్, మల్నీడి ప్రసాద్, జంగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు





## ఎంపీ క్యాంపు కార్యాలయంలో వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములుకు నివాళులు



ఏలూరు, నేటి శుభోదయ ::: మాజీ హెూం మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక నేతలు కార్యాలయ సిబ్బంది పటేల్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహానుభావులు దేశం కోసం చేసిన కృషిని, త్యాగాలను ప్రస్తుతించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశ వ్యాప్తంగా ఉన్న వందలాది సంస్థానాలన్నిటినీ విలీనం చేసి దేశ సమైక్యతను కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని వక్తలు కొనియాడారు. అదేవిధంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని సంకల్పించి 58 రోజుల కఠోర నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తుచేసుకున్నారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని తక్షణం అప్పగించాలి**

**నిర్లక్ష్యం కొనసాగితే ఖమ్మం నుంచే రాష్ట్రవ్యాప్త పోరాటం**

**సమస్యల సాధన కోసం ఐక్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధం**

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

**టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా టి. సంతోష్ చక్రవర్తి ఎన్నిక**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా



పోరాడుతామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదల, క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేశాయని, అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' చేపట్టక తప్పదని హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని, జర్నలిస్టులందరికీ చెందిన సంఘమని పునరుద్ఘాటించారు. భయపడకుండా ధైర్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్, పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య, కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్, మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ తీర్మానాలు

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారం మాదిరిగానే, మృతి చెందిన జర్నలిస్టులకు కూడా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల వరకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ, మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మూతపడిన ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను వెంటనే తెరిపించి, గతంలో అర్హత పొందిన లిస్టులో ఉన్న జర్నలిస్టులందరికీ బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, భౌతిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న ఇండ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వంతో సత్వర చర్చలు చేపట్టాలని, జర్నలిస్టులకు న్యాయ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని, అన్ని కమిటీలలో మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులు రాత్రి వేళ ఇంటికి చేరుకునే సమయంలో రవాణా భద్రతను ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని ఈ మహాసభ గట్టిగా డిమాండ్ చేసింది.



## కెవికె గరికపాడు నందు బయో 45 హైబ్రిడ్ మొక్కలను పై శిక్షణ కార్యక్రమం



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ) : జగ్గయ్యపేట మండలం గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం, నందు మొక్కజొన్న లో నూతన రకమైన HQPM-5 ఇంప్రూవ్డ్, హైబ్రిడ్ విత్తనం యొక్క ఉపయోగాల గురించి రైతులకి వివరించడం జరిగింది. దీనిని ఐ సి ఏ ఆర్ - ఐ ఏ ఆర్ ఐ, ఢిల్లీ వాళ్ళు వృద్ధి చేయడం జరిగింది మరియు ఈ రకం మొక్కజొన్న కృషి ఉన్నతి యోజన కింద, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ మిషన్ లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామాలలో సామూహిక ప్రధమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించడం కోసం రైతులకి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు మొక్కజొన్న పంటలో విత్తనం వేసినప్పుడు నుండి మరియు పంట కోసేంత వరకు తీసుకోవాల్సిన కలుపు యాజమాన్యం, ఎరువులు యాజమాన్యం, నీటి యాజమాన్యం మరియు చీడపీడల యాజమాన్యం గురించి కె.వికె శాస్త్రవేత్త డాక్టర్ పిఎన్ శివప్రసాద్ రైతులకు వివరించడం జరిగింది. ఈ రకం లో ప్రోవైటమిన్ ఏ (6.6 పిపిఎం) ట్రిప్టో ఫ్యాన్ (0.72 %) lysine (3.37 %) అధికంగా ఉండి 120 రోజుల పంట కాలంలో 28- 30 క్వింటాళ్లు ఎకరానికి దిగుబడి వస్తుందని వివరించారు. మొక్కజొన్న పంటలలో రైతులు ఎక్కువగా వాడే ఎరువులను గురించి ప్రత్యేకంగా చర్చా కార్యక్రమం నిర్వహించి, ఎంత మోతాదులో ఎరువులు వేసుకోవాలో లీఫ్ కలర్ చార్ట్ ద్వారా తెలియజేయడం జరిగింది. తరువాత హ్యాండ్ పుష్ సీడ్ డ్రిల్ యొక్క వాడే విధానం మరియు అమరిక గురించి తెలియజేశారు. తరువాత రైతులకి HQPM-5 విత్తనం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కెవికె శాస్త్రవేత్తలు అయినా డాక్టర్ కె లక్ష్మీ కళ మరియు డాక్టర్ ఐ వెంకట్ రెడ్డి, రైతులు మరియు కె వి కె సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అరగంటకు మించి సోషల్ మీడియా వాడితే పిల్లలకు డేంజర్

### తాజా అధ్యయనంలో ఆందోళనకర విషయాలు



హైదరాబాద్, **(నేటి శుభోదయ):** ::: రోజుకు అరగంటకు మించి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై గడిపే పిల్లల్లో క్రమంగా ఏకాగ్రత తగ్గుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. దాదాపు 8,000 మందికి పైగా చిన్నారులపై నాలుగేళ్లపాటు నిర్వహించిన ఈ పరిశోధనలో ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్వీడన్‌కు చెందిన కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, అమెరికాలోని ఒరెగాన్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ పరిశోధకులు సంయుక్తంగా ఈ అధ్యయనం నిర్వహించారు. 9 నుంచి 14 సంవత్సరాల వయసున్న 8,324 మంది పిల్లల స్క్రీన్ అలవాట్లను వీరు పరిశీలించారు. అధ్యయనం ప్రకారం, 9 ఏళ్ల వయసులో సగటున 30 నిమిషాలుగా ఉన్న సోషల్ మీడియా వాడకం, 13 ఏళ్లు వచ్చేసరికి రోజుకు 2.5 గంటలకు పెరిగింది. అనేక ప్లాట్‌ఫామ్‌లు 13 ఏళ్ల వయసును కనీస అర్హతగా నిర్దేశించినప్పటికీ, వాడకం అంతకంటే ముందే మొదలవుతున్నట్లు తేలింది. పరిశోధన బృందానికి చెందిన ప్రొఫెసర్ టోర్కెల్ క్లింగ్‌బర్గ్ మాట్లాడుతూ "సోషల్ మీడియాలో నిరంతరం వచ్చే సందేశాలు, నోటిఫికేషన్లు పిల్లల దృష్టిని మరల్చుతాయి. ఏదైనా మెసేజ్ వచ్చిందేమోనన్న ఆలోచన కూడా వారి ఏకాగ్రతను దెబ్బతీస్తుంది. ఇదే ఈ సమస్యకు ప్రధాన కారణం" అని వివరించారు. పిల్లల సామాజిక, ఆర్థిక నేపథ్యం లేదా వారికి జన్యుపరంగా ఏడీహెచ్‌డీ లక్షణాలు ఉన్నాయా..? అనే దానితో సంబంధం లేకుండా ఈ ప్రభావం కనిపిస్తోందని తెలిపారు.

## విజ్ఞాన్ యూనివర్సిటీ వారు నిర్వహించిన డివిజన్ సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆవరణంలో అతలిటిక్స్ స్పోర్ట్స్ క్రీడా పోటీలు

### ఖో-ఖో లో బ్రహ్మనాయుడు స్కూలు విద్యార్థుల హవా




నేటి శుభోదయ 15 డిసెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : అండర్ 14 అండర్ 17 విభాగాలలో మొదటి స్థానం బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముందంజ ఈ నెల 8,9,10 మూడు రోజుల విజ్ఞాన్ యూనివర్సిటీ వారు నిర్వహించిన గురజాల డివిజన్ సెయింట్ జోసెఫ్స్ రెంటచింతల పాఠశాల వేదికగా జరిగిన క్రీడా పోటీలలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో అండర్- 14,అండర్- 17 విభాగాలలో మొదటి స్థానం బాలికల విభాగంలో అండర్-17 ద్వితీయ స్థానం సాధించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. శివ శేషిరెడ్డి తెలిపారు. అథ్లెటిక్స్ విభాగంలో 800 మీటర్స్ బాలికల విభాగంలో హర్షిత ప్రథమ స్థానం.





అండర్-17 బాలుర విభాగంలో అంకమ్మరాజు బ్రాడ్ జంప్ లో ద్వితీయ స్థానం గెలుపొందడం జరిగినదని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు స్వర్ణ రాజు, అమల,సుష్మితతెలియజేశారు. గెలుపొందిన విద్యార్థుల ను వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ బాల నాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## జలదుర్గం గ్రామాన్ని మండలం కేంద్రముగా ప్రకటించేంతవరకు పోరాడతాము




నేటి శుభోదయ డోన్ / నియోజకవర్గ ప్రతినిధి నియోజకవర్గ ప్రతినిధి : ప్యాపిలి మండల కేంద్రములో పెద్ద గ్రామమైన జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంతవరకు ఉద్యమం ఆగదని సిపిఎం నాయకులు నక్కిశ్రీకాంత్, అబ్దుల్ రహ్మాన్,పద్మ శాలి శ్రీనివాసులు, అవాజ్ అధ్యక్షులు జలదుర్గం రసూల్, కాంగ్రెస్ నాయకులు చిక్కెము నాగరాజు, చక్రాల ఖాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జలదుర్గం బస్టాండ్ లో స్థానిక సీఐటీయూ ఆవాజ్ కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము జరిగినది. పద్మశాలి శ్రీనివాసులు, ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.గ్రామములో 15 వేలకు పైగా జనాభా, 2900 హెక్టార్ ల భూమి, ప్రభుత్వ ఆసుపత్రి, హైస్కూల్, పోలీస్ స్టేషన్, హాస్టల్, పశు ఆసుపత్రి, బ్యాంక్, గ్రంథాలయం, పోస్టాఫీస్, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు 2, రైతు భరోసా కేంద్రాలు 2,ఎలిమెంట్ స్కూల్ 3 ఉన్నాయని ప్రభుత్వం జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తే గంద్రాలా దగ్గర సర్వే 1197 సర్వే నంబర్లో 100 ఎకరాలు మండల కార్యాలయాలకు రోడ్డుపక్కనే ప్రభుత్వ భూమి ఉన్నదని, నాయకులు తెలిపారు.కావునా జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేసుకునేందుకు రిలే దీక్షలు చేపడతామని తెలిపారు.ఈ కారక్రమములో ఎంపీటీసీ జయరామయ్య, సీఐటీయూ నాయకులు గౌండా హుస్సేన్ ,వడ్డే శ్రీనివాసులు, గౌన్ డా మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భువాజీ హుస్సేన్వలి, ఏం ఆర్ పి ఎస్ నాయకులు శివ ప్రతాప్ రాసిపోగుల నాగేశ్వరావు, తిరుపాలు, అవ్వాజ్ కమిటి నాయకులు మాసూమ్ మహబూబ్ బాషా, ఖలీల్ రుసుం పీర్, ఇ దురు, పామ్ బాషా, హుస్సేన్ పీర్ , మహిళా నాయకులు రాసిపోగుల పుల్లమ్మ, రోజాబీ, హుస్సేన్బి నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.




# నైపుణ్యతతో విజయాలు సొంతం : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకున్నప్పుడే విజయాలు దరి చేరుతాయి

### పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ భద్రాద్రి కాలనీలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యతను పెంచుకుంటే జీవితంలో విజయాలు సొంతం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ భద్రాద్రి



కాలనీలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్ ను ప్రారంభించి, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యున్నత విద్యను ప్రభుత్వ రంగంలో అందించే సంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు మంచి పేరు ఉందని, కేంద్రీయ విద్యాలయాలలో అడ్మిషన్ల కొరకు కలెక్టర్ గా తనకు అనేక దరఖాస్తులు వస్తాయని, ఈ విద్యాలయంలో చదవాలని బయట మంచి డిమాండ్ ఉందని అన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో చదివేందుకు అవకాశం వచ్చిన ప్రతి విద్యార్థి అదృష్టవంతుడని, చిన్నతనంలో తనకు ఇటువంటి మంచి విద్యాలయాల్లో చదువుకునే అవకాశం లభించలేదని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న సదుపాయాలను ఎంత మెరుగ్గా వినియోగించుకుంటా మనే దానిపై మన సక్సెస్ ఆధారపడి ఉంటుందని కలెక్టర్ అన్నారు. కేంద్రీయ విద్యాలయంలో చదివే విద్యార్థులు క్రీడలలో, అకడమిక్స్ లో సమాంతరంగా రాణిస్తున్నారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దేశంలో మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి సమగ్ర అభివృద్ధికి కేంద్రీయ విద్యాలయాలు దోహద పడుతున్నాయని అన్నారు. జీవితంలో మనం విజయాల వెనుక పరిగెత్తవద్దని, మనకు ఆసక్తి ఉన్న రంగాలలో విశిష్టమైన నైపుణ్యత పెంచుకుంటే విజయాలు వాటంతటవే మనకు వస్తాయని తెలిపారు. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడాకారులు సైతం ఒకే రోజు గొప్పవారు కాలేదని, రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేస్తూ తమ నైపుణ్యతకు పదును పెట్టడం వల్ల అనేక విజయాలు సాధించారని, వారి నుంచి మనం ఆ స్ఫూర్తి





నేర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులుఎల్లప్పుడూఏలక్ష్యాన్ని అసాధ్యంగా భావించవద్దని, చిన్నతనంలో తాను కూడా సివిల్ సర్వీసెస్ పెద్ద పెద్ద స్కూల్స్ లో చదివే వారి కోసమేనని భావించానని, రోజులు గడిచే కొద్దీ తాను కూడా ఇతరులతో పోటీ పడవచ్చని భావించి సివిల్స్ పరీక్షలు రాశానని, పలుమార్లు వైఫల్యం చెందినప్పటికీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ మరోసారి ప్రయత్నించడం వల్ల విజయం సాధించానని కలెక్టర్ తెలిపారు. మనకు ఆసక్తి గల రంగంలో నైపుణ్యత సాధించడం కోసం చాలా కష్టపడాల్సి ఉంటుందని, అదే సమయంలో మనపై నమ్మకం ఎప్పుడు వదలవద్దని, కష్టం, నమ్మకం కలిస్తే ఎంత పెద్ద లక్ష్యమైన సాధ్యం అవుతుందని అన్నారు.



నైపుణ్యత పెంపొందించుకోవడం జీవితాంతం కొనసాగించాలని, విజయాలు జీవన ప్రయాణంలో ఒక భాగంగా మాత్రమే పరిగణించాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు పీఎం శ్రీ కేంద్రీయ పాఠశాల చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కవీంద్రరాయ్, టీచర్లు నసీరుద్దీన్ బాబా, సిహెచ్. నరేంద్ర కుమార్, అనిల్ భట్, తన్మాయి, ఊర్మిళ, విభాష, మమత, త్రినేత్ర తదితరులు పాల్గొన్నారు.

# 63 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలు

### మూడో విడత ఎన్నికలను సైతం ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రత

### 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 78 రూట్ మొబైల్ పార్టీలు,15 ఎఫ్ఎస్టీ బృందాలు, 30 ఎస్ఎస్టీ బృందాలు

### సెక్షన్ 163 యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 63 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ తెలిపారు. మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, మద్యం, డబ్బులు, కానుకల పంపిణీపై ప్రత్యేక బృందాలు దృష్టి సారించాయన్నారు. పౌరులు సమన్వయం పాటించి నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఎన్నికలకు ఎక్కడైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలింగ్ మొదలు ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేంత వరకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, ఆరు మండలాలకు ఎనిమిది మంది ఏసీపీలు, 20 సిఐలు, 87 మంది ఎస్సైలు, 17 వందల మంది సిబ్బందికి బందోబస్తు విధులు కేటాయించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు,3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 78 రూట్ మొబైల్ పార్టీలు, 15 ఎఫ్ఎస్టీ బృందాలు, 30 ఎస్ఎస్టీ బృందాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నాయని, సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ బృందాలతో పికెటింగ్ నిర్వహించి అప్రమత్తంగా. ఉన్నామని, ఎక్కడా గొడవలు జరగకుండా పోలీస్ బృందాలతో ఫ్లాగ్మార్చ్ నిర్వహించామని, సమస్యలను సృష్టించే వారిని ముందస్తు బైండోవర్ చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి వంద మీటర్ల దూరంలో ఉండాలని అన్నారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని,విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని చెప్పారు.

## వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి రూ 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు..

### APSIDC GO.RT No.671 ద్వారా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్

### - 17 వేల ఎకరాల ఆయకట్టుకు ఊపిరి..






ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ) జగ్గయ్యపేట మండలం వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి సోమవారం నాడు APSIDC GO.RT No.671 ద్వారా వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ నిధుల మంజూరుతో పథకం పరిధిలోని సుమారు 17 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం తిరిగి అందుబాటులోకి రానుందని ఆమె తెలిపారు. గత వైసీపీ పాలనలో ఈ కీలక ఎత్తిపోతల పథకం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై, గత పాలకులు మోటార్లను కూడా అమ్ముకున్నారని తంగిరాల సౌమ్య విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినట్లు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) మరియు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రాజగోపాల్ (తాతయ్య) కలిసి, జగ్గయ్యపేట-నందిగామ నియోజకవర్గాలకు అనుసంధానంగా ఉన్న వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు తక్షణమే నిధులు మంజూరు చేయాల్సిన అవసరాన్ని ఇటీవల కాలంలో వివరించినట్లు పేర్కొన్నారు. దీని ఫలితంగానే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తంగిరాల సౌమ్య గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ , సంబంధిత శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు , విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) గార్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): టీడీపీ మండల అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో విస్సన్నపేట టీడీపీ మండల కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కూటమి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు వివరాలు ఇలా ఉన్నాయి విస్సన్నపేట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో భాగంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు(బద్దె)తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కె.వి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాయల సుబ్బారావు మాట్లాడుతూ 1901 నుండి 1952 సంవత్సరాల మధ్య కాలంలో మన దేశానికి అమరజీవి పొట్టి శ్రీరాములు విశేష సేవలు అందించారని తెలియచేస్తున్నా భారత స్వాతంత్ర సమరయోధుడు, గాంధేయ వాది, మరియు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో అత్యంత కీలక పాత్ర పోషించిన మహనీయుడు తన పోరాటంలో తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ 1952 సంవత్సరంలో 56 రోజులు పాటు నిరాహార దీక్ష చేసి మహనీయుడుగా అమరజీవి అయ్యారని తెలియజేశారు. ఆయన మరణం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడిందని ఆయనను తెలుగు ప్రజలు అమరజీవిగా గౌరవించుకోవడం శుభ పరిణామం అన్నారు అమరజీవి పొట్టి శ్రీరాములు తన చదువు పూర్తయ్యాక ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పటికీ ఉద్యోగాన్ని వదిలి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో క్విట్ ఇండియా ఉద్యమంలో సురుకుగా నిమగ్నమయ్యారన్నారు స్వాతంత్ర సముపార్జన అనంతరం తెలుగు మాట్లాడే ప్రాంతాల కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 1952 అక్టోబర్ 19 తేదీన మద్రాసులో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టి 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించి 1952 డిసెంబర్ 15న ఆయన శివైక్యం చెందడం జరిగిందని ఆ సమయంలో ఆంధ్ర రాష్ట్రంలో తీవ్ర అల్లరిలో నిరసనలకు దారి తీయటంతో దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆనాడు ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ ను ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ,తిరువూరు మార్కెటింగ్ డైరెక్టర్ పల్లెపాం రాంబాబు, సహకార సంఘ అధ్యక్షుడు బద్రీనాథ్, వడ్లమూడి చంటి,కాకర్ల అప్పారావు,ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,పార్టీ సీనియర్ నాయకులు పలగాని సత్యనారాయణ, రామినేని రామారావు,ముత్తం శెట్టి వంశీ,వడ్లమూడి మాధవరావు,దాయక నారాయణ,గంజినపోయిన శ్రీనివాస రావు,టీడీపీ మండల ఉపాధ్యక్షులు మేడా రాజశేఖర్, జిల్లా నాయకులు రంగారావు,గిరి రెడ్డి,బాణావత్ అశోక్, అబ్బినేని మల్లికార్జునరావు,జనసేన నాయకులు అడపా శ్రీనివాసరావు,తేజ తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్టమస్ వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా ,జగ్గయ్యపేట డిసెంబరు15 (బేతురంగా - నేటి శుభోదయ): జగ్గయ్యపేట మండలంలోని షేర్ మొహమ్మద్ పేట ఆర్సీఎం చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఫాదర్ జయరాజు మాట్లాడుతూ ఏసేపు తండ్రి మరియ మాత తల్లి గర్భము ధరించి లోక రక్షకుడు జన్మించెను. ప్రజలను తాము చేయు పాపముల నుండి రక్షించుటకు భూలోకమునకు వచ్చెను.ఆయనే ప్రభువైన క్రీస్తు అన్నారు. తదుపరి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ జయరాజు,బ్రదర్ సుధాకర్,సిస్టర్స్ శైల,లిని,పాస్టర్స్ ఏలియా,పిలిప్,సంఘ పెద్దలు అన్నెపాగ సురేష్,కిషోర్ బాబు,మరియమ్మ, కుమారి, సాగర్ మాత, రోస్ మేరీ, ఝాన్సీ, పద్మ, సైదమ్మ, సునీత, కరుణ కుమారి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## గురువన్నపేట అభివృద్ధే ధ్యేయం - సర్పంచ్ అభ్యర్థి జహంగీర్



గజ్వేల్ నియోజకవర్గం, 15 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట కొమరవెల్లి మండలం గురువన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి బుడిగే జహంగీర్ సోమవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నాకు గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని నాయకుడుగా కాదు సేవకుడిగా వస్తున్నానని,గురువన్నపేట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, విద్య వైద్యం ఉపాధి అవకాశాలతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు

## మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ అనే అంశం పై అతిథి ఉపన్యాసం



విస్సన్నపేట : నేటి శుభోదయం(ప్రతినిధి కమలాకర్ ): తిరువూరు నియోజకవర్గంలోని శ్రీ వాహిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో నందు మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ అనే అంశంపై అతిథి ఉపన్యాసం విజయవంతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమం 15-12-2025 తేదీన విద్యార్థుల కోసం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి అతిథి ఉపన్యాసాన్ని బిర్లా న్యూ లిమిటెడ్ సంస్థ నందు చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎన్.శేష శ్రీనివాస్ ఉపన్యసించారు పరిశ్రమలో తనకు ఉన్న విస్తృత అనుభవాన్ని ఆధారంగా నాయకత్వ లక్షణాలు,సమర్థవంతమైన నిర్వహణ విధానాలు,మేనేజ్‌మెంట్ స్ట్రాటజీలు, అలాగే ప్రస్తుత పరిశ్రమ అవసరాలు మరియు అంచనాలపై విద్యార్థులకు విలువైన విషయాలతో అవగాహనను అందించారు ప్రత్యేకంగా విద్యార్థులు భవిష్యత్తులో పరిశ్రమలో ఎదుర్కొనే సవాళ్లు,ఉద్యోగ అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి,నిర్ణయాలను తీసుకునే సామర్థ్యం మరియు జట్టు నిర్వహణ వంటి అంశాలను స్పష్టంగా వివరించారు ఆయన ప్రసంగం విద్యార్థులను ఆలోచింపజేసేలా చెప్పటంతో విద్యార్థినీ విద్యార్థులు వృత్తిలో జీవితానికి దిశానిర్దేశం చేసినట్లు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు అత్యంత సమాచారాత్మకంగా,ఉపయోగకరంగా ఉండటంతో మేనేజ్‌మెంట్ విద్యను ప్రాయోగిక దృక్పథంతో అర్థం చేసుకునేందుకు ఎంతో దోహదపడింది. కార్యక్రమం ముగింపులో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ ఎంబీఏ విభాగ అధ్యాపకులు మరియు విద్యార్థులు అతిథి వక్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన

### ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ): జగ్గయ్యపేట పట్టణం 29వ వార్డు అయ్యప్ప నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో 300 మీటర్ల మేర నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. వెల్డింగ్ శ్రీను ఇంటి వద్ద నుంచి ప్రభుత్వ గర్ల్స్ హాస్టల్ వరకు, అలాగే కాసర్గడ్డ నరేష్ ఇంటి వద్ద నుంచి గెల్ల పూర్ణయ్య ఇంటి వరకు నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణి తో కలిసి , పనుల నాణ్యతను పరిశీలించి , నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పునుగుపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటడం ద్వారా

### కాలుష్యమైన వాతావరణాన్ని పారద్రోలవచ్చు

### కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్య కుమార్




విజయవాడ, డిసెంబర్ 15 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): మొక్కలు నాటడం ద్వారా కలుషితమైన వాతావరణాన్ని పారద్రోలవొచ్చని శ్రీ దుర్గమల్లేశ్వరి సిద్దార్ధ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ వి. వి. సుబ్రహ్మణ్య కుమార్ అన్నారు. సోమవారం సెంట్రల్ బ్యాంకు సహకారంతో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వచ్చని పర్యావరణ సమతుల్యతకు, మానవ మనుగడకు చాలా అవసరమని అన్నారు. చెట్లనుంచి వచ్చే ఆక్సిజన్ ను మనం పీల్చడం వలన ఆరోగ్యం ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. సతీష్ బాబు ,రీజినల్ హెడ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎం.ఫణి మాచిరాజు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బెంజ్ సర్కిల్ బ్రాంచ్ విజయవాడ,తిరుమల రావు సీనియర్ మేనేజర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ క. సరళ, టీ.నాగరాణి, బ్యాంక్ సిబ్బంది మరియు విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా

### కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

### ఇంటింటి ప్రచారంలో ఇండ్ల లలిత కనకయ్య



గజ్వేల్ నియోజకవర్గం, 15 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఇండ్ల లలిత కనకయ్య బరిలో ఉన్నారు. సోమవారం నాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఇండ్ల లలిత కనకయ్య మాట్లాడుతూ ఆశతో కాదు ఉన్నత ఆశయాలతో మీ ముందుకు వచ్చామని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తనను గ్రామ సర్పంచిగా గెలిపిస్తే ముందుగా గ్రామంలో బొడ్రాయి పండుగ ఘనంగా నిర్వహిస్తామని, అలాగే గ్రామదేవతల పండుగలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రభుత్వ నిధులతో ఇప్పటికే సిసి రోడ్ల పనులు మొదలయ్యాయని, మిగిలి ఉన్న సిసి రోడ్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రిని కలవడం జరిగిందని ఇంకా గ్రామనికి 100 ఇందిరమ్మ ఇల్లు కావాలని, అలాగే గ్రామానికి ఒక మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసులకు నూతన భవనాలను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. గ్రామంలో తను 30 సంవత్సరాల పాటు భవన నిర్మాణ కార్మిక రంగంలో ఉన్నానని, గ్రామంపై గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన తనకు ఉందని, గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి అలాగే, మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### ఎల్లప్పుడు గ్రామస్తులకు అందుబాటులో ఉంటా

### గ్రామ అభివృద్ధి ప్రజాసేవ లక్ష్యం

### కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

### పుల్లోజి కిరణ్ కుమార్ చారి



గజ్వేల్ నియోజకవర్గం, 15 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పుల్లోజి కిరణ్ కుమార్ చారి బరిలో ఉన్నారు. సోమవారం నాడు ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతామని, గ్రామంపై, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన తనకు ఉన్నదని, ఇటీవల కాలంలో గ్రామ సర్పంచిగా పనిచేసి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రామపంచాయతీ నూతన భవనం, మహిళ సమైక్య భవనం, వైకుంఠధామంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. మరోసారి సర్పంచ్ గా గ్రామ ప్రజలు తోపాటు గ్రామానికి అవకాశం ఇస్తే గ్రామంలోని మిగిలిన సిసి రోడ్లు తోపాటు గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను సమకూరుస్తానని, అలాగే గ్రామంలో ఆడబిడ్డ పుడితే తన పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తానని, పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు ఆర్థిక సాయం అందజేస్తానని, గ్రామ పంచాయతీకి ఒక అంబులెన్స్ ను సమకూరుస్తానని, అలాగే గ్రామ పాలకవర్గంతో చర్చించి గ్రామానికి వైకుంఠ రథం అందిస్తామని తెలిపారు. గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామం ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. మంగోల్ గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి, అలాగే మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

### గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా -కోగూరి కిష్టారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం, 15 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కోగూరి కిష్టారెడ్డి బరిలో ఉన్నారు. సోమవారం నాడు తిప్పారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కొండపాక ఏఎంసి చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపు భూంరెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోగూరి కిష్టారెడ్డికి కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కోగూరి కిష్టారెడ్డి మంచి వ్యక్తి, రాజకీయ అనుభవం, కష్టపడే తత్వం గల వ్యక్తి అని అతనిని గెలిపించుకుంటే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి కోగూరి కిష్టారెడ్డి మాట్లాడుతూ ఆశతో కాదు ఉన్నత ఆశయాలతో మీ ముందుకు వచ్చానని, ఎల్లప్పుడు అందరికీ అందుబాటులో ఉండి, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తనకు గ్రామంపై, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తాననిపై తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత మహిళలు పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి అలాగే, మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించండి

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి

### గ్రామాన్ని అన్నిరంగంలో అభివృద్ధి చేస్తా

### ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

### సర్పంచ్ అభ్యర్థి వైనాల పర్షరాములు



గజ్వేల్ నియోజకవర్గం, 15 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): ఏమి అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని ప్రజలు ఆలోచిస్తున్నారని, గ్రామలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆరెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వైనాల పర్షరాములుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 23 నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను నేర వేర్చ లేక ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచి అభ్యర్థి వైనాల పర్షరాములు మాట్లాడుతూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని, గతంలో గ్రామ సర్పంచ్ గా పనిచేసి సొంత స్థలంలో గ్రామపంచాయతీ భవనం నిర్మించామని, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం నిర్మిచామని, గ్రామ సర్పంచ్ గా మరొకసారి అవకాశం ఇస్తే గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజీ తోపాటు గురువన్నపేట నుండి కుకునూరుపల్లి వరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో రోడ్డు వేస్తామని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే నూతన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు పార్టీలకతీతంగా ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోవర్ధన్, బచ్చల కర్ణాకర్, నాగపూరి లక్ష్మణ్, కొయ్యడ రాజు, జిల్లా స్వామి, బుడుగే గణేష్, జిల్లా విశ్వాస్, జిల్లా కృష్ణ, జిల్లా హరిష్, వరుగంటి కిష్టయ్య, తుక్కోజు హరికృష్ణ, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్-శంకరపల్లి బస్సులపై ప్రయాణికుల ఆవేదన



నేటి శుభోదయ వికారాబాద్ 15 డిసెంబర్ : వికారాబాద్ నుండి శంకరపల్లి మరియు శంకరపల్లి నుండి వికారాబాద్ రూట్‌లో బస్సుల సమయ పాలన లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**ప్రత్యక్ష ప్రయాణికుల ప్రకారం:**



ఒకేసారి 2-3 బస్సులు వస్తే, తర్వాత గంటల పాటు బస్సు లేకుండా ఉండటం బస్సుల షెడ్యూల్ పూర్తిగా అనిశ్చితంగా మారడం విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు నిత్య ప్రయాణానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నట్టుగా సమయ పట్టిక ప్రకారం బస్సులు నడపాలి రద్దీ సమయాల్లో అదనపు బస్సులు అందుబాటులో ఉంచాలి ఆర్ టీ సీ అధికారుల పర్యవేక్షణలో షెడ్యూల్ క్రమబద్ధీకరించాలి ఇప్పటికైనా అధికారులు స్పందించి సమయ పాలన పాటించకపోతే ప్రయాణికుల నిరసనలు తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది" అంటూ విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.

# సీతక్క స్ఫూర్తి తో పోలవరం నిర్వాసితుల సమస్యల పై పోరాటాలు చేద్దాం

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య..



కున వరం:- డిసెంబర్ 15: (నేటి శుభోదయం) మండలంలోని ఆర్కూర్ గ్రామానికి చెందిన అమరజీవి కామ్రేడ్ పాయం సీతమ్మ స్థూపం వద్ద సోమవారం ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం బృందం. తదుపరి జెండా ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ చివరి దాకా పేదప్రజలు, మహిళలు, గిరిజనులు, పోడు భూములు ,పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరాటాలు నడిపి ప్రభుత్వాలు పెట్టిన పోలీసు కేసులు లో జైలు జీవితం గడిపారు అని అన్నారు. ప్రజాప్రతినిధిగా మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు అనుకోని యాడారు.పాయం సీతమ్మ 2010 డిసెంబర్ 15న సుమారు 55 సంవత్సరాల వయసులో కన్నుమూసారు. సాంప్రదాయకంగా కమ్యూనిస్టు పార్టీ కుటుంబానికి చెందిన ఆమె చిన్నతనం నుండే ప్రజా సమస్యలపై జరిగే పోరాటాలలో చురుగ్గా పాల్గొన్నారు. పెద్దార్కూరు తొలి నుండి కమ్యూనిస్టు పార్టీకి బలమైన గ్రామం పార్టీ చీలిక సమయంలో అంతా సిపిఎం వైపు నిలబడ్డారు. 1960 లలో గ్రామంలో దౌర్జన్యం చేయటానికి వచ్చిన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ను కొట్టి వెనక్కి పంపి సాహసవంతుడిగా పేరుపొందిన కామ్రేడ్ పాయం రామయ్య సీతమ్మకు పెదనాన్న. అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్యకు మేనత్త కూతురు. తనకు పాఠశాల చదువు లేకపోయినా ఎర్రజెండా వెలుగులో చైతన్యం పొంది ప్రజా సమస్యలను అధ్యయనం చేసి పోరాటాల్లో పాల్గొన్నది. 1978 సంవత్సరం ఆ గ్రామ యువకులతో పాటు సిపిఎం సభ్యత్వం స్వీకరించింది.1975 అత్యవసర పరిస్థితి కాలంలో పోరాటాల్లో మాతోపాటు చురుగ్గా పాల్గొన్నది. సైకిల్ తొక్కేది తాను మహిళ అయినప్పటికీ పురుషులతో పాటు సమానంగా , అదనంగా పనిచేసి చేశారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,మడకం నాగమణి మండల కమిటీ సభ్యులు పాయం సత్యనారాయణ ఎంపీటీసీ ధర్మ ల అమ్మాజీ, శాఖ కార్యదర్శులు పాయం వెంకటేశ్వర్లు,మడకం సత్యనారాయణ, ఉయక కన్నయ్య, కుటుంబ సభ్యులు పాయం రాజయ్య, సున్నం రంగమ్మ తదితరులు పాల్గొన్నారు .




## వికారాబాద్ పట్టణం - బీఆర్ఎస్ భవన్‌లో నూతన సర్పంచుల మర్యాద పూర్వక కలయిక



నేటి శుభోదయ వికారాబాద్ 15 డిసెంబర్ : వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి లో ఉన్న బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం (బీఆర్ఎస్ భవన్) లో నూతనంగా ఎన్నికైన పంచాయతీ ప్రతినిధులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు: శ్రీకాంత్ రెడ్డి గారు %-% మర్పల్లి మండలం రావులపల్లి గ్రామ సర్పంచ్ ఓగులాపురం లక్ష్మి వెంకటయ్య గారు - దారూర్ మండలం గట్టెపల్లి గ్రామ సర్పంచ్ ఉలెందర్ గారు - రుద్రారం గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా పార్టీ నేతలు నూతన సర్పంచులను అభినందించి, గ్రామాభివృద్ధికి పాలనలో పార్టీ మార్గదర్శకాలను అనుసరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు చేరువగా ఉండి సమస్యల పరిష్కారానికి నిబద్ధంగా పని చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు



## నేటి నుండే కోదండ రామాలయంలో ధనుర్మాస వేడుకలు



వైరా నేటి శుభోదయ: శ్రీ వైరా కోదండ రామస్వామి దేవాలయంలో ఈరోజు నుండి వచ్చేనెల 14వ తారీకు వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు ఆలయ అర్చకులు శ్రీ ఆరుట్ల సతీష్ కుమార్ చార్యులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజు నిత్య కార్యక్రమాలు ఉదయం ప్రాతఃఖాల ఆరాధన ఉదయం 5:30 నిమిషాలకు తిరుప్పావై సేవలు ఉదయం ఆరు గంటల నుండి తిరుప్పావై పాసుర విన్నపం ప్రవచనములు ఉదయం 9:30 గంటలకు శ్రీ గోదా రంగనాదుల మూర్తులకు విశేషాలు 30వ తారీకు మంగళవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి రోజున మూడు గంటలకు స్వామివారికి అభిషేకం మహోత్సవము ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వార దర్శన 108 దివ్య మంగళహారతులు 11 వ తారీకు ఆదివారం 10 గంటలకు కూడారై ఉత్సవములు అష్టోత్తర శతనామాలు 108 గంగాళములతో క్షీరాన్న నివేదన తులసి పూజ 14 వ తారీకు బుధవారం పదిన్నర గంటలకు శ్రీ గోదారంగా నాథుల కళ్యాణ మహోత్సవం జరుగుతాయని తెలిపారు ప్రతిరోజు 9 గంటలకు గోదాదేవి కుంకుమార్చనలు వికాస తరంగిణి శ్రీ శివ సాయి భక్త బృందం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ఉంటాయని తెలిపారు ఈరోజుమంగళవారం 16వ తారీకు మధ్యాహ్నం 12 గంటల యాభై నిమిషాలకు ధనుర్మాస వ్రతం ప్రారంభమవుతుందని తెలిపారు కావున భక్తులందరూ ఈ విశేష కార్యక్రమాల్లో పాల్గొని గోత్రనామార్చనతో పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు అదే విధంగా వైరా మండలంలోని అన్ని కోదండ రామాలయాల్లో ధనుర్మాస వేడుకలు జరగనున్నాయి ఈ వేడుకల్లో భాగంగా ప్రతి దేవాలయంలో ప్రాతకాలర్చన విష్ణు సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు ప్రతిరోజు తిరుప్పావై చదవనున్నారు

## గౌడ మహిళా సంఘ అధ్యక్షురాలిగా సుధారాణి, యువత అధ్యక్షుడిగా హరిబాబుల ప్రమాణస్వీకారం





గుడివాడ, డిసెంబర్ 15 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా రాజులపాటి వీరబాబు, ప్రధాన కార్యదర్శి శొంఠి అయ్యప్ప మరియు వారి కార్యవర్గం ప్రమాణస్వీకార, గుడివాడ గౌడ్ యూత్ అధ్యక్షుడిగా మరీదు హరిబాబు, ప్రధాన కార్యదర్శి శొంఠి అనీల్ కుమార్ మరియు వారి కార్యవర్గం, గుడివాడ గౌడ్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ప యార్లగడ్డ సుధారాణి కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. గుడివాడ గౌడ సంఘం నూతన అధ్యక్షులు రాజులపాటి వీరబాబు అధ్యక్షతన రాష్ట్ర గౌడ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య , బొర్రా చలమయ్య ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యార్లగడ్డ గోవర్ధనరావు, శొంఠి ఆంజనేయులు . , గౌడ సంఘీయులు, గౌడ్ యూత్, గౌడ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఈ నెల 17 వ తేదీన మూడవ విడత పోలింగ్

### సమన్వయము తో నిర్వహించండి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్.



నేటి శుభోదయ వికారాబాద్ 15 డిసెంబర్ : మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే.. మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలనీ.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే పరిగిమండలం కుల్కచర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ, మండలాల్లో.చేయాల్సిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి మండల స్పెషల్ అధికారులు, ఎం పి డి ఓ లు,తహసీల్దార్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలునుండి మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి ప్రణాళిక ప్రకారం సరిగ్గా జరగాలన్నారు. పి ఎస్ వారీగా మెటీరియల్ నెంబర్ ప్రకారం ఉండాలని, పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడే సిబ్బంది ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని, పోలింగ్ స్టేషన్ వారీగా మెటీరియల్ చెక్ చేసుకొని తీసుకోవాలని, మధ్యాహ్నం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్ లకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబందించిన రిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయం...లో ఫార్మాట్ లకు తగ్గట్టు గా టి పోల్ లో సబ్మిట్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లో రీ కౌంటింగ్ చేయరాదని, సరియైన పద్ధతి లో కౌంటింగ్ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీ ఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్ లు, ఆర్వో లు, పి ఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్జర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి ఆర్ ఓ మంగీ లాల్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## పిర్యాదులను వెంటనే పరికరించాలి అని అధికారులకు సూచన

### - డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా




మల్కాజిగిరి, డిసెంబర్ 15: **(నేటి శుభోదయ):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాతీయ సుల్తానా అధికారులకు సూచించారు. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 8 పిర్యాదులు అందాయని తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 2, ఇంజనీరింగ్ విభాగానికి 3, వెటర్నరీ విభాగానికి 1, ఎలక్ట్రికల్ విభాగానికి 1, యు.బి.డి. విభాగానికి 1 పిర్యాదు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆమె సూచనలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల్లో గెలిచిన టిడిపి ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు అభినందన కార్యక్రమం

### తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం అభినందనలు





వైరా నేటి శుభోదయ: వైరా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులను ఉపసర్పంచ్లుగా ఎన్నికైన వారికి అభినంద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుతో గెలుపొందిన వార్డు సభ్యులు మరియు ఉపసర్పంచుల ను ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా వైరా మండల అధ్యక్షులు కీలార్ సురేందర్ మాట్లాడుతూ వైరా మండలంలోని గ్రామాల వారీగా స్టేజి పినపాక గ్రామంలోని



గుండపుడి రణదీపు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు తుమ్మల దివ్య పుణ్యపురం భర్త రాఘవయ్య ఉపసర్పంచి వార్డు సభ్యులు కే అప్పారావు వాకధాని వెంకట నరసయ్య లింగన్నపేట బాణాల మధుసూదన్చారి వార్డు సభ్యులు గరికపాడు మాగంటి వెంకటస్వామి వార్డు సభ్యులు ముసలమడుగు కొరివి రాంబాబు ఉపసర్పంచి పాలడుగు సుజాత ఉపసర్పంచి ఖానాపురం బొడ్డు హరి గన్నవరం ఒక వార్డు వార్డులోని తెలుగుదేశం పార్టీ తరఫున విజయం సాధించారని 12 మంది నాలుగు ఉప సర్పంచ్లు పదవులు పొందిన వారికి ఆ గ్రామ శాఖల అధ్యక్షులు అభినందనలు తెలియజేశారు మరియు ఎన్నికల్లో పొత్తుల కుదిరించుకున్న అన్ని పార్టీల మండల శాఖలకు కృతజ్ఞతలు తెలియజేసినారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వైరా మండల కార్యదర్శి అధ్యక్షులు నర్సిరెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసినారు ఈ సందర్భంగా నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే సుత్తితో ఎన్నికల్లో పోరాడి పార్టీ ఉనికిని కాపాడి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని గెలిచినవారు గెలిపించిన వారికి మరి ఎన్నికల్లో పాల్గొన్న వారికి అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో వైరా మాజీ సొసైటీ అధ్యక్షులు మందడపు మధుసూదన్ రావు వైరా మండల కార్యదర్శి గాలి రామకృష్ణ ఉపాధ్యక్షులు రుద్రాక్షల ఉదయ్ పట్టణ అధ్యక్షులు కార్యదర్శిలు బొల్లెపల్లి శ్రీనివాసరావు మరియు గుండ్ల నాగేశ్వరావు పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరి వెంకటేశ్వరావు సేవా కాంతారావు మాదినేని రామారావు పట్టణ ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు రైతు సంఘం నాయకులు అమర్నేని వేణుగోపాలరావు కొత్త పార్టీ రమేష్ అంజి రావు కోట దాసు సూర్యదేవర వెంకటకృష్ణ ఈడ గ్రామ అధ్యక్షులు కార్యదర్శిలు కార్యక్రమంలోనికి హాజరైనారు తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు కార్యదర్శి తోటకూర పార్వతి కొండపునేని లింగమ్మ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

## నేటి యువతరం భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ సామర్థ్యంపై నమ్మకంతో ముందుకు సాగాలి

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో.... మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే

### జాబ్ మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించిన 24 ప్రముఖ సంస్థలు, పరిశ్రమలు

### ముందు ఉద్యోగానికి ప్రాధాన్యతనిస్తూ...తరువాత లక్ష్యాల వైపు పయనించాలి

### అనుభవంతో కూడిన,నైపుణ్యం ఉంటే.... మంచి స్థాయిలో ఉంటారు: ఎమ్మెల్యే రాము

### కెరీర్ ప్రారంభంలో వచ్చే సమస్యలను ఎదుర్కొంటే.... కచ్చితంగా ప్రగతి సాధిస్తారు..




గుడివాడ, డిసెంబర్ 15 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ):: నేటి యువతరం భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ వెనకడుగు వేయకుండా, సామర్థ్యంపై నమ్మకంతో ముందుకు సాగాలని గుడివాడ



ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.నేటి ఆధునిక యుగంలో ఐటీ పరిశ్రమ కంటే అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగాయని ఆయన చెప్పారు.వెనిగండ్ల ఫౌండేషన్, రెడ్ సన్ ఫౌండేషన్ మరియు ఉపాధి శాఖల ఆధ్వర్యంలో గుడివాడ పట్టణం శ్రీరాంపురంలోని స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన యువత పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా మేళాలో పాల్గొన్న అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... నేడు గుడివాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో అనేక ప్రముఖ సంస్థలు పాల్గొనడం మంచి విషయం అన్నారు. నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా ఐటీ పరిశ్రమ కంటే అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. నేడు జాబ్ మేళాలో పాల్గొన్న యువత ముందు ఉద్యోగం సాధించడంపై దృష్టి పెట్టాలన్నారు. చిన్న పెద్ద అనే వ్యత్యాసం చూడకుండా ముందు వచ్చిన ఉద్యోగంలో చేరడం వల్ల వచ్చే అనుభవం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనుభవం నైపుణ్యం ఉన్నవారు తప్పకుండా భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉంటారని ఎమ్మెల్యే రాము యువతకు ఉపదేశించారు. ముఖ్యంగా కెరీర్ ప్రారంభంలో అనేక సమస్యలు వస్తాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటే కచ్చితంగా ప్రగతి సాధిస్తారన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివిన చదువుకు సార్ధకత సాధించుకుంటూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్ సన్ ఫౌండేషన్ సభ్యులు గద్దం భాను, సురేష్, ఐటీ ట్రైనర్స్ ఆశాజ్యోతి, ఆర్.మహాలక్ష్మి, వెనిగండ్ల ఫౌండేషన్ సభ్యులు, ఉపాధి శాఖ కార్యాలయం ప్రతినిధులు,టాటా కన్సల్టెన్సీ,హీరో,ఐటీసీ,యమహా, నిట్,ఫ్యూచర్ సొల్యూషన్, తదితర 24 సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## వినాయక్ నగర్‌ను కాకతీయ నగర్‌గా సవరించాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



నేరెడ్ మెట్, డిసెంబర్ 15: **(నేటి శుభోదయ):** జిహెచ్ఎంసి పరిధిలో ఇటీవల ప్రకటించిన వార్డుల విభజన ప్రక్రియతో పలు ప్రాంతాల్లో గందరగోళం నెలకొనగా, డివిజన్ వార్డుల పేర్ల సవరణ కోరుతూ కాలనీవాసుల వినతుల పరంపర కొనసాగుతోంది. ఇందులో భాగంగా వినాయక్ నగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు మల్కాజిగిరి సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. తాజా వార్డు విభజనలో తమ ప్రాంతాన్ని “వినాయక్ నగర్”గా నమోదు చేయడం జరిగిందని, అయితే వాస్తవంగా ఆ ప్రాంతంలోని అధిక భాగం కాకతీయ నగర్ పరిధిలోనే ఉంటుందని తెలిపారు. అసలు వినాయక్ నగర్ ప్రాంతం తాజా విభజన ప్రకారం సఫిల్‌గూడ వార్డులోకి వెళ్తుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పేరుతో కొనసాగితే ప్రజల్లో అయోమయం ఏర్పడే అవకాశముందని పేర్కొన్నారు. కావున తాజా 187వ డివిజన్ ప్రకారం తమ వార్డు పేరును “వినాయక్ నగర్” నుండి “కాకతీయ నగర్”గా సవరించాలని కోరుతూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని వార్డు పేర్లపై స్పష్టత తీసుకురావాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో ఎన్. ప్రభాకర్ రెడ్డి, రామ్ చంద్ర, గోపాల్, సాయి సాగర్, వెంకటేష్ చారి, జోసెఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



యాడికి డిసెంబర్ 15 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో ఉన్న పంచాయతీ కార్యాలయం ఆవరణ ఎదురుగా ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సభ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించి అమరజీవి పొట్టి శ్రీరాములు అమరహే అంటూ నినాదాలు చేస్తూ మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు జీఎస్టీ రవి , కేదార్, సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు..

## స్టేట్ ర్యాంకర్లు జీవితంలో స్థిరపడి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పట్టుదలతో శ్రమిస్తే కోరుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు

### ఎం.పి.హెచ్.డబ్ల్యు (ఫిమేల్) పరీక్షా ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్ధిని లను అభినందించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో ఎం.పి.హెచ్.డబ్ల్యు (ఫిమేల్) పరీక్షా ఫలితాలలో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థినులకు కలెక్టర్ మిఠాయిలు పంచి అభినందించారు. రాష్ట్రస్థాయిలో రెండు, నాలుగు,





ఐదు, ఏడు, ఎనిమిది, పదవ ర్యాంకులు, జిల్లాస్థాయిలో మొదటి 15 ర్యాంకులు సాధించటంతో పాటు గత మూడేళ్లుగా వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకుల్ని కైవసం చేసుకోవడానికి విద్యార్థినులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేతను కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పేద విద్యార్థినులు, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారు స్థానిక మహిళా ప్రాంగణంలో చదువుకొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పుడే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తదనుగుణంగా శ్రమిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, దీనికి ఈ ఫలితాలే తార్కాణమని తెలిపారు. ఇంతటితో ఆగకుండా మరింత ప్రతిభతో ముందుకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగాలను సైతం సాధించి తమ కాళ్ళపై తాము నిలబడాలని అభిలాషించారు.

### ర్యాంకులు పొందినవారు

జబ్బా పావని -స్టేట్ రెండవ ర్యాంకు,
మచ్చా శ్రావణి- స్టేట్ నాల్గవ ర్యాంకు,
దేవత్ సంధ్యవిక -స్టేట్ 5వ ర్యాంక్,
చిదిం మౌనిక- స్టేట్ 7 వ ర్యాంకు,



బానోతు కల్పన-స్టేట్ 8 వ ర్యాంకు,
పగిడిపల్లి రాజేశ్వరి- స్టేట్ 10 వ ర్యాంకు సాధించారు.

ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది నాగ సరస్వతి, స్పందన, మల్లిక, సుదీర్, సుకన్య, మౌనిక, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుతో భావితరాలకు భరోసా

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
### ఇంధన పొదుపు వారోత్సవాల...
### పోస్టర్లు, ప్రచార పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే




గుడివాడ, డిసెంబర్ 15 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇంధన పొదుపు చర్యలు పాటిస్తూ భావితరాలకు భరోసా ఇవ్వాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్, ప్రచార పత్రికలను రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో సోమవారం ఉదయం అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేలా ఇంధన వనరులను బాధ్యతతో వినియోగించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రణాళిక ప్రకారం ఇంధన పొదుపుపై ప్రజ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలతో విద్యుత్ ఆదా చేయడం వల్ల పర్యావరణ హితమై కాకుండా డబ్బు కూడా ఆదా అవుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి. ఇ.జిబి శ్రీనివాసరావు, ఏడీలు బాపిరాజు, కిరణ్ బాబు, ఏఈలు బ్రహ్మానందరావు ఉష, సూర్యప్రకాశరావు, శ్రీహరి ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మార్కెట్ కమిటీచైర్మన్ బోళ్ల గంగారావుకు వినతి



వైరా నేటి శుభోదయ: వైరా మండలం స్టేజి పినపాక గ్రామ రైతులు యువత రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు విషయంలో బిల్లులు ఆలస్యం చేయొద్దని సోమవారం వైరా మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో 8 లారీలకు సంబంధించిన బిల్లులు రిలీజ్ చేయకపోవడంతో స్టేజి పినపాకపినపాక యూత్ మరియు గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి కృష్ణారావు సూచనతో ఉప సర్పంచ్ గుడిపూడి రణధీర్ ఆధ్వర్యంలో ఏవో దృష్టికి తీసుకు వెళ్లార, వెంటనే స్పందించి మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ సమస్యను కలెక్టర్ కి తీసుకొని వెళ్లి వెంటనే సమస్యను పుష్కరించారు అని వారు తెలిపారు. సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంగారం మాట్లాడుతూ రైతుల సమస్యలను నిత్యం పరిష్కరిస్తామని రైతులకు ఎక్కడ ఇబ్బంది రాదని రైతు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారుఈ కార్యక్రమం లో పినపాక గ్రామ రైతులు మరియు పినపాక యూత్ సభ్యులు ఉపసర్పంచ్ గుడిపూడి రణధీర్, తుమ్మలపల్లి లక్ష్మణ్, చల్లగుండ్ల హరి బాబు, చెరుకూరి సతీష్, బోడేపూడి వినయ్ కుమార్, పంతగని పూర్ణచంద్ర, నల్ల సాయి, నిఖిల్, తన్నీరు సాగర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు..

# మైనారిటీలకు చేయూతనివ్వండి అంటూ

### మైనార్టీ సంక్షేమ మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరెడ్ మెట్, డిసెంబర్ 15:**(నేటి శుభోదయ):** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం మరింత తోడ్పాటు అందించాలని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మంత్రి అజారుద్దీన్ను, మైనార్టీ వెల్ఫేర్ సెక్రెటరీ షఫీఉల్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ మైనార్టీలకు అవసరమైన సంక్షేమ చర్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రైస్తవులకు అందించే ఫీస్ట్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలని, చర్చిలకు పెయింటింగ్, ఎలక్ట్రికల్ లైటింగ్ పనుల కోసం ఆర్థిక సహాయం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముస్లిం%-%క్రైస్తవులకు స్మశానవాటిక స్థలాన్ని కేటాయించాలని, పాస్టర్లకు జీతాలు అందించే విధానంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, హెూలీ ల్యాండ్ టూర్‌కు క్రైస్తవ సోదరులను తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి అజారుద్దీన్, సెక్రెటరీ షఫీఉల్లా సానుకూలంగా స్పందిస్తూ, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు,బి.ఆర్.ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, సాయి గౌడ్, సంపత్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వంశీ ముదిరాజ్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, మోసీన్, పవన్, రేవంత్ రెడ్డి, దినేష్ క్రైస్తవ సంఘాల నాయకులు లియోనార్డ్ మీఘర్, దినకర్, సాల్మన్, డేవిడ్ ఫ్రాంక్లిన్, శర్వానంద్ తదితరులు ఉన్నారు.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

### జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్.
### డివిజన్ లోని ప్రాంతాల మార్పు చేర్పుల పై
### జిహెచ్ఎంసి పెద్ద అంబర్ పేట్ సర్కిల్ డూప్యూటీ కమీషనర్ కి







ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 15: ఇటీవల జిఎస్ఎంసి విడుదల చేసిన వార్డుల పునఃర్విభజన లో భాగంగా అస్తవ్యస్తంగా, ఆశాస్త్రియంగా, అవగాహన లేమితో ఏర్పాటు చేసిన పెద్ద అంబర్ పేట్-52వ డివిజన్, కుంట్లూర్ -51వ డివిజన్ పై బీఎస్పీ రంగా రెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వినర్ యంజాల ప్రహ్లాద్ ఆధ్వర్యంలో అభ్యంతరాలు తెలుపుతూ పెద్ద అంబర్ పేట్ సర్కిల్ డూప్యూటీ కమీషనర్ రవీందర్ రెడ్డికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా పెద్ద అంబర్ పేట్,పసుమాముల, తారామతి పేట్,బాచారం ప్రాంతాలను కలుపుకొని పెద్ద అంబర్ పేట్ డివిజన్-52 ను మరియు కుంట్లూర్,హత్తి గూడ,తట్టి అన్నారం,తట్టిఖాన కుతుబుల్లాపూర్, గౌరెల్లి ప్రాంతాలను కలుపుకొని కుంట్లూర్ డివిజన్-51 ను ఏర్పాటు చెయ్యాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ , బీఎస్పీ సీనియర్ నాయకులు చిత్రం కృష్ణ గారు, నాయకులు పంగ శ్రీశైలం. శ్రీకాంత్ గార్లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల కోసం ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

### ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 15 నేటి శుభోదయ: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడవ విడత ఎన్నికలు ఆర్మూర్ డివిజన్ పరిదిలో జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్.,ఆర్మూర్ ఎ.సి.పి కార్యాలయంలో





సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు.ప్రధానంగా ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల సమస్యాత్మకమైన అతిసమస్యాత్మకమైనటువంటి పోలింగ్ స్టేషన్ ను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి,ప్రచారం,గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు.అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు.ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు,మద్యం,మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర,అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.విలేజ్ పోలీసు అధికారులు (విపిఓ)ఆయా గ్రామలపై నిఘా ఉంచి,ముందస్తు సమాచారాన్ని సేకరించి,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు. ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని,ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని,ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏ.సి.పి జె.వెంకటేశ్వర్ రెడ్డి,ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ పి.సత్యనారాయణ గౌడ్,ఆర్మూర్ రూరల్ సి.ఐ కె.శ్రీధర్ రెడ్డి,భీంగల్ సి.ఐ పి.సత్యనారాయణ గౌడ్,బాల్కొండ ఎస్.ఐ కె.శైలేందర్,నందిపేట్ ఎస్.ఐ జి.శ్యామ్ రాజ్,వేల్పూర్ ఎస్.ఐ బి.సంజీవ్,ఎస్.ఐ ముప్కాల్ కిరణ్ పాల్,మెండోరా ఎస్.ఐ సుహాసిని,భీంగల్ ఎస్.ఐ కె.సందీప్,మోర్తాడ్ ఎస్.ఐ బి.రాము,కమ్మర్పల్లి ఎస్.ఐ జి.అనీల్ రెడ్డి,ఏర్గట్ల ఎస్.ఐ పి.రాజేశ్వర్,మాక్లూర్ ఎస్.ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పంటలను మద్దతు ధరలతో కొనుగోలు చేయాలి

### సిపిఐ మండల కార్యదర్శి జూలూరు మహమ్మద్ రఫీ



యాడికి డిసెంబర్ 15 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ధాన్యం, మొక్కజొన్న, పత్తి, అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ , సిపిఐ నాయకులు , రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం యాడికి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని .ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, గోనె సంచులు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తేమ శాతం, రంగు మారిందన్న కారణాలతో ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు 75 కేజీల బస్తాను తక్కువ ధరకు అమ్మి భారీగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నా మార్కెట్లో రూ.1600 నుంచి 1700కే కొనుగోలు జరుగుతోందని, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పత్తి రైతులు కూడా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వల్ల తీవ్రంగా నష్టపోయారని, సీసీఐ కేంద్రాల్లో అనేక కొర్రీలు పెట్టి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి కల్పిస్తున్నారని ఆరోపించారు.రాయలసీమ జిల్లాల్లో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అరటి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కిలో అరటి ధర రూ.0.50 కూడా రావడం లేదని తెలిపారు. వ్యాపారస్తుల సిండికేట్ వల్ల రైతుల ఆదాయం దెబ్బతింటోందని పేర్కొన్నారు. మొంథా తుఫాను కారణంగా భారీ నష్టం జరిగినప్పటికీ రైతులకు ఇప్పటివరకు సరైన నష్టపరిహారం అందలేదని, పంటల భీమా పథకాలు కూడా రైతులకు ఉపయోగపడడం లేదని విమర్శించారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘాలు పలు డిమాండ్లను ప్రకటించాయి. మద్దతు ధరలతో పాటు బోనస్ చెల్లించి పంటలు కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని, పంటల భీమా ఉచితంగా అమలు చేయాలని, వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ప్రతాపరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నబి రసూల్ గరిడీ శివన్న, సుబ్బారావు పాల్గొన్నారు

# జి హెచ్ ఎమ్ సి కమిషనర్‌ను కలిసి డిలిమిటేషన్‌పై పునఃపరిశీలన కోరిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరెడ్ మెట్, డిసెంబర్ 15:**(నేటి శుభోదయ):** జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన డిలిమిటేషన్ ప్రక్రియలో ప్రజలకు అభ్యంతరకరంగా ఉన్న మార్పులను పునఃపరిశీలించాలని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ను కోరారు కోరారు. ఈ మేరకు ఆయన మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణణ్ ఐఏఎస్, జీహెచ్ఎంసీ సీసీపీ శ్రీనివాస్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన డిలిమిటేషన్ గెజిట్ నోటిఫికేషన్‌పై పూర్వ పరిశీలన చేయాలని ఎమ్మెల్యే కోరారు. సర్కిళ్లు, డివిజన్ల వారీగా ప్రజలకు ఇబ్బందులు కలిగించే మార్పులను, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న అంశాలను కమిషనర్ దృష్టికి వివరంగా తీసుకువచ్చారు. ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక పరిస్థితులు, జనాభా సాంద్రతలను పరిగణలోకి తీసుకొని న్యాయసమ్మతమైన మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. అల్వాల్ సర్కిల్‌కు సంబంధించిన అంశాలు: అల్వాల్ డివిజన్ పేరును "టెంపుల్ అల్వాల్"గా మార్చడాన్ని ఉపసంహరించి, యథావిధిగా "అల్వాల్"గానే కొనసాగించాలని కోరారు. రీట్రీట్ కాలనీ, బీహెచ్ఈఎల్ కాలనీ, తిరుమల ఎంక్లేవ్, వెంకట్ రమణ కాలనీ, చంద్రపురం కాలనీలను అల్వాల్ డివిజన్‌లోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. వెంకటాపురం డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ, బోరాహ కమ్యూనిటీ, లోటస్ పాండ్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఆర్ఫన్ మసీదు ప్రాంతాలను హస్మత్‌పేట్ డివిజన్‌లో కలపడం వల్ల ప్రజలకు పాలనా పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.

**మల్కాజ్‌గిరి సర్కిల్‌కు సంబంధించిన అంశాలు:**

నేరేడ్మెట్ డివిజన్ పేరును "డిఫెన్స్ కాలనీ డివిజన్"గా మార్చడంపై పునఃపరిశీలన చేయాలని, వినాయక్ నగర్ డివిజన్‌ను "కాకతీయ నగర్ డివిజన్"గా, సఫిల్గుడా డివిజన్‌ను "వినాయక్ నగర్ డివిజన్"గా పేరు మార్పు చేయాలని సూచించారు.

మౌలాలి డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించి సంతోష్ నగర్, దీనదయాళ్ నగర్, డీ జంక్షన్, గీతానగర్, వెంకటేశ్వర నగర్ ఎక్స్‌టెన్షన్, ఆర్కేజీ కాలనీ, శారదా దేవి హాస్పిటల్ లేన్ ప్రాంతాలతో కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. పాలనా సౌలభ్యం దృష్ట్యా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించాలని, బలరాం నగర్ డివిజన్‌కు "నేరేడ్మెట్ డివిజన్"గా పేరు మార్చాలని సూచించారు. గౌతమ్ నగర్-మీర్జల్‌గూడ డివిజన్ పరిధిలో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న కాలనీలు ఒకే డివిజన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి, పూర్వ పరిశీలన చేసి తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, బి.ఆర్.ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, సాయి గౌడ్, సంపత్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వంశీ ముదిరాజ్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, మోసీన్, పవన్, రేవంత్ రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పెన్షనర్స్ డే సందర్భంగా జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు








నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 15 నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిజామాబాద్ జిల్లా శాఖ ఆహ్వానం మేరకు,అఖిల భారత పెన్షనర్స్ డే సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం నిజామాబాద్‌లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధికి జీవితకాలం సేవలందించిన పెన్షనర్లను నేటి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు.పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉండగా,వాటి పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.పెన్షన్ల బకాయిలు,వైద్య సౌకర్యాలు,ఆరోగ్య బీమా,డి.ఏ.బకాయిలు వంటి మౌలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.విశ్రాంత ఉద్యోగులు భిక్ష అడిగే స్థితికి కాకుండా,గౌరవప్రదమైన జీవితం గడపాల్సిన హక్కు ఉందని,ఆ హక్కుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా తాను అసెంబ్లీలోనూ,ప్రజల మధ్య ఉండి నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రజా కార్యక్రమాలకు పరిమితమై,పెన్షనర్ల వాస్తవ సమస్యలను పక్కన పెట్టడం దురదృష్టకరమని విమర్శించారు.ఆరోగ్యం,ఐక్యత,సామాజిక స్ఫూర్తిని పెంపొందించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ప్రశంసనీయం అయినప్పటికీ,వాటితో పాటు పెన్షనర్ల జీవన భద్రతకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు,వివిధ శాఖల ప్రతినిధులు,క్రీడల్లో పాల్గొన్న పెన్షనర్స్,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్ చెరువు కాపాడాలి

## యువ నాయకుడు క్యాతం మధు కృష్ణ



శామీర్ పేట, డిసెంబర్ 15:(**నేటి శుభోదయ**): ఫార్మా కంపెనీల రసాయన వ్యర్థాలతో లక్ష్మాపూర్ పెద్ద చెరువు కలుషితమవుతుండటంతో ప్రజలు, రైతులు, పశు పక్షాదులను కాపాడాలని లక్ష్మాపూర్ యువనాయకుడు క్యాతం మధు కృష్ణ కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదు చేశారు. కర్నపట్ల ఫార్మా ఫేజ్%-%3 నుంచి వచ్చిన వ్యర్థాలు చెరువులో కలవడంతో చేపలు మృతి చెందుతున్నాయని, ఆయకట్టు పొలాల్లో పంటలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఇదే నీటిని తాగునీటిగా వినియోగించడంతో గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని పేర్కొంటూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 15ఎస్ ఎమ్ పి టి 5 ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న యువ నాయకుడు క్యాతం మధు కృష్ణ

## స్వర్ణాంధ్ర ఏ 2047 -పి4 కార్యక్రమంలో కుట్టు మిషన్లు, ఎలక్ట్రికల్ వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా – నేటి శుభోదయ): జగ్గయ్యపేట మండలం, ధర్మవరప్పాడు తండాలోని రామ్‌కో సిమెంట్స్ ఫ్యాక్టరీ ఆవరణలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర ఏ 2047 – పి4 కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు మరియు ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి రామ్‌కో సిమెంట్స్ ఫ్యాక్టరీ వారు స్పాన్సర్‌గా



వ్యవహరించగా, ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, ఎలక్ట్రికల్ వాహనాలను అందజేశారు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన స్వర్ణాంధ్ర ఏ 2047 కార్యక్రమం రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే మహత్తర ప్రణాళిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయని తెలిపారు. రామ్‌కో సిమెంట్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినప్పటి నుంచే సిఎస్ఆర్ నిధుల ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం, మౌలిక సదుపాయాల కల్పనలో ముందుండటం అభినందనీయమని అన్నారు. ప్రత్యేకంగా ఈ రోజు కుట్టు మిషన్లు, ఎలక్ట్రికల్ ఆటోలు అందజేయడం ద్వారా లబ్ధిదారుల జీవనోపాధికి తోడ్పాటు అందిస్తున్నందుకు రామ్‌కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్య కార్యక్రమాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మరింత విస్తృతంగా అమలవుతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో %=ఙా% బాలకృష్ణ , ఫ్యాక్టరీ యాజమాన్యం %ూ౦=ఖ% మూర్తిరావు , ఫరూక్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ రెండవ విడతలో కూడా కాంగ్రెస్ హవా

### డిసిసి అధ్యక్షులు కే.నగేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 15 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మొదటి విడతల సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన విధంగానే రెండవ విడతలో కూడా అత్యధిక స్థానాలు గెలిచి ముందంజలో ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.నగేష్ రెడ్డి అన్నారు.నగేష్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం జరిగింది.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నెరవేర్చే విధంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతాము.రెండవ విడతలో జరిగిని 196 సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దాదాపు137 స్తనాలు కైవసం చేసుకోవడం జరిగింది.ఇందులో దాదాపు సగం స్థానాలు ఎన్నికల కంటే ముందే కాంగ్రెస్ అభ్యర్థులకు ఏకగ్రీవం అయ్యాయి.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రజాపాలన ఎంత విజయవంతంగా చేస్తున్నారో ప్రజలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారో తెలపడానికి ఇదే నిదర్శనం.ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూనే ఇందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు,ఓటు వేసి కాంగ్రెస్ నాయకులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని పెంచాలనే నిర్ణయాన్ని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తోందని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా వెల్లడించారు

అబిడ్స్ నేటి శుభోదయ భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని పెంచాలనే నిర్ణయాన్ని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తోందని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ రంగం లాభాల కంటే ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈనెల 12వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గం ప్రో క్యాపిటల్ ఆర్థిక సంస్కరణలకు ఆమోదం తెలిపిందన్నారు. భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 100% పెంచడం సరైన నిర్ణయం కాదన్నారు. 1999లో ఐఆర్డిఏ) బిల్లును ఆమోదించడం ద్వారా భీమారంగాన్ని జాతీయకరణ నుండి విముక్తి చేశారన్నారు. అప్పటినుండి విదేశీ బాగా సామ్యాలతో కూడిన అనేక ప్రైవేట్ బీమా సంస్థలు జీవిత బీమా మరియు సాధారణ భీమా రంగంలో తమ కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు ఈ సంస్థలకు వ్యాపార నిర్వహించడానికి మూలధనం ఎప్పుడు సమస్యగా లేదన్నారు. బీమా సంస్థలు వినియోగిస్తున్న మొత్తం మూలధనంలో ఎఫ్డిఐ వాటా కేవలం 32 శాతం అని గుర్తు చేశారు ఇలాంటి పరిస్థితుల్లో భీమా రంగంలో ఎఫ్డిఐ పరిమితిని నూరు శాతం పెంచి విదేశీ మూలధనానికి సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వడం తగదన్నారు ఇది భారత దేశ ఆర్థిక వ్యవస్థ పైనే ప్రభావం చూపుతోందన్నారు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే గమనించి తమ నిర్ణయాన్ని పునర్ సమీక్షించుకోవాలన్నారు అప్పటి వరకు తమ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు

## మున్నూరు కాపు జిల్లా నాయకులకు రాష్ట్ర అధ్యక్షుడి దిశానిర్దేశం



శామీర్ పేట, డిసెంబర్ 15:(**నేటిశుభోదయ**): మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా చాట్లపల్లి నర్సింగరావు పటేల్ లు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గంలో మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి మున్నూరు కాపు పెద్దలను కలసి పూర్తి స్థాయి కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసి జాబితా పంపాలని దిశానిర్దేశం చేశారు. తదుపరి పరిశీలన అనంతరం పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మెగూడ మున్సిపల్ అధ్యక్షుడు తోట నరేష్ పటేల్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పలువుల రాజు పటేల్, ఘట్కేసర్ మండల అధ్యక్షుడు కాటికం లక్ష్మణ్ పటేల్, మౌలాలి హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ పటేల్, నాచారం సంఘం పెద్దలు ఆకుల మల్లేష్ పటేల్తో పాటు పలువురు మున్నూరు కాపు కుల సంఘము నాయకులు పాల్గొన్నారు. 15ఎస్ ఎమ్ పి టి 6 మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తంని సన్మానిస్తున్న నూతన కమిటీ

# అరాచకాన్ని ప్రోత్సహించటమేనా వైసీపీ ఎజెండా....

## జగనన్న ఉండగా నేరస్తులు అందరికీ పండుగే....

## నీచులను వెనకేసుకొస్తున్న జగన్....

## రాష్ట్రం పట్ల సమాజం పట్ల జగన్కు ఏ బాధ్యత ఉందా?....

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్



అమరావతి డిసెంబర్ 15,(**నేటి శుభోదయ**): ఒక హంతకుడికి సంఘీభావం తెల్పడం బహుశా చరిత్రలో మనం ఎక్కడ చూసి ఉండవేమోనని, పల్నాడు వల్లకాడు చేసిన దుర్మార్గుడికి సంఘీభావం అంటూ వైసీపీ హంతకులను ప్రోత్సహిస్తూ దిగజారిపోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కిరాతంగా హత్య చేసి సుప్రీంకోర్టు చీవాట్లతో లొంగిపోవడానికి వెళ్తూ బలప్రదర్శన చేయడానికి సిద్ధం అయ్యారని. అడ్డుకున్న ప్రభుత్వంపై రెడ్ బుక్ రాజ్యాంగం అని ఏడవటం వైసీపీ నీచ రాజకీయాలకు అంగా లేకుండా పోయిందని ఆయన విమర్శించారు అరాచకవాది జగన్మోహన్ రెడ్డి అండతో మరో అరాచకవాది పిన్నెల్లి ఐదేళ్లు పల్నాడుని వల్లకాడుగా మార్చాడని. తనుకు ఎదురు చెప్తే ఎవరైనా సరే అతి కిరాతకంగా నరికి చంపాడని. పల్నాడు నరరూప రాక్షసుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని చట్టపరంగా ఉరి తీసినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పల్నాడుమొత్తం ఎదురుచూస్తోందని తెలిపారు గత ఐదేళ్ల పిన్నెల్లి పాలనలో 8 హత్యలు, 79 దాడులు జరిగాయి. బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలపై దాదాపు 51 దాడులు జరిగాయని. అటువంటి రాక్షసుడు మంచివాడా ? అని ఆయన ప్రశ్నించారు గత ప్రభుత్వంలో శవాన్ని సొంతూరు కూడా తీసుకెళ్లలేని పరిస్థితి పల్నాడులో ఉందంటే శాంతి భద్రతలు అదుపుతప్పాయో అర్థం చేసుకోవాలని. పిన్నెల్లి నరహంతకులు చేసిన హత్యా రాజకీయాలపై సుప్రీంకోర్టే అవాక్కు అయిందని. కోర్టు దృష్టిలో నేరస్తులు వైసీపీ ముఠాకి వాళ్ళ నాయకుడికి మాత్రం మంచివారిగా కనిపిస్తున్నారని ఆయన తెలిపారు 'జై జగన్' అనలేదని తోట చంద్రయ్యను పీక కోసేశారని జల్లయ్యని పొట్టన పెట్టుకున్నారని, తురకా కిషోర్ వంటి రాక్షసులను తయారు చేసి ప్రజల మీద వదిలేసి, వారి ఆర్తనాదాల మధ్య జగన్మోహన్ రెడ్డితో కలిసి సైకో అనందం పొందిన నీచులు పిన్నెల్లి సోదరులని ఆయన మండిపడ్డారు బడుగు బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసారని. వాళ్ళు మనుషులు కదా? నరహంతకులను వెనకే సుకునే జగన్మోహన్ రెడ్డి కి కనీసం మానవత్వం లేదా అని ఆయన ప్రశ్నించారు అధికార మతంతో చేసిన నేరాలు ఘోరాలు శాపాలుగా వెంటాడుతున్నప్పుడు. అక్రమ కేసులని సానుభూతి కోసం టాపిక్ డైవర్షన్ రాజకీయాలు చేయడం వైసిపికే చెందుతుందని ఆయన విమర్శించారు మాచర్లలో ప్రజలు రాక్షసుడు పేడ వదిలిందని సంబరాలు చేసుకుంటుంటే ప్రజలు సంతోషంగా ఉంటే చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నాడని ఆయన మండిపడ్డారు ఒక హంతకుడికి పాపం పండి కోర్టు ఆదేశాల ద్వారా అరెస్టు అయితే అక్కసుమ నిర్బంధన అంటున్నా వైసీపీకి కోర్టు అంటే లెక్క లేదా ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదా? జగన్మోహన్ రెడ్డి ఇలాంటి సైకో నాయకులు రాష్ట్రంలో ఉండటం రాష్ట్రానికి ప్రమాదకరమని ఆయన మండిపడ్డారు

### నీచులను వెనకేసు కొస్తున్న జగన్ రెడ్డి ....

హత్యలు కుట్రలు కుతంత్రాలు అల్లర్లు చేసే వారిని వైసిపి పదవులు ఇచ్చి మరీ ప్రోత్సహించడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు డ్రగ్స్ దందా నడిపిస్తూ యువత భవిత నాశనం చేసిన కొండారెడ్డి డ్రగ్స్ తో ఈగల్ టీం కి అడ్డంగా దొరికిపోయిన వాటిని వెనకేసుకొస్తున్నాడని ఆయన విమర్శించారు నకిలీ మద్యము కుట్ర చేసి ప్రభుత్వమై బురద జల్లే కేటుగాళ్లను జగన్ సమర్థిస్తాడని ఆయన విమర్శించారు ఐదేళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని నకిలీ మద్యంతో 30 వేల మంది ప్రాణాలు బలిగొన్న హంతకులని జగన్ అమాయకులని అంటున్నాడని ఆయన విమర్శించారు ఒక దళితుడిని కిడ్నాప్ చేసి కిరాతకంగా హింసించిన గన్నవరం కూడా గుండా జగన్మోహన్ రెడ్డికి అందగాడిగా కనిపిస్తున్నాడని ఆయన విమర్శించారు దేవుడి ప్రసాదాన్ని కల్తీ చేసిన కల్తీ గాళ్లను మంచివారు అంటారా? అని ఆయన విమర్శించారు దేవుడి సొమ్ము దొంగతనం అనే మహా పాపాన్ని చిన్న దొంగతనంగా జగన్ కొట్టి పడేసాడని ఆయన విమర్శించారు. రప్పా రప్పా బ్యానర్లతో ర్యాలీ చేసి జగన్ నేరం మనస్తత్వాన్నీ నిరూపించుకున్నాడని ఆయన విమర్శించారు హంతకులను గంజాయి బ్యాచ్ ని బెట్టింగ్ బ్యాచ్ ని. చివరకు దిగజారి మహిళలని. వేధించిన వాళ్లని కూడా జగన్ పరామర్శించాడని ఆయన విమర్శించారు అధికారం కోల్పోయి ఖాళీగా ఉంటున్న జగన్ రెడ్డి "జగనన్న ఉండగా నేరస్తులు అందరికీ పండుగే" అన్న భరోసా సిగ్గులేకుండా కల్పిస్తున్నాడని ఆయన విమర్శించారు రాష్ట్రం పట్ల సమాజం పట్ల జగన్ రెడ్డికి ఏ బాధ్యత ఉండదు స్వార్థము మోసము నేరము ద్రోహం ఈ నాలుగింటికి రూపమే జగన్ అని పాతర్ల రమేష్ మండిపడ్డారు

## అస్తవ్యస్తంగా కొత్త డివిజన్ల ఏర్పాటు..

### మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి..



శేరిలింగంపల్లి నేడు శుభోదయ ప్రతినిధి.: కొత్త గా ఏర్పడిన డివిజన్ ల ఏర్పాటులో శాస్త్రీయంగా లేకుండా ఉన్నాయని రీకార్డులలో లేని మురికి కాలువలను హద్దులుగా చూపించారు.సుప్రీం కోర్టు కేసులో




ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్ లేకున్నా రోడ్ ఉన్నట్టు హద్దులు చూపించారు. కాలనీలను రెండుగా చీల్చి హద్దులుగా నిర్ణయించారు.బస్తీలన్నీ ఒక డివిజన్ గా ,కాలనీ లన్నీ ఒక డివిజన్ గా విడదీశారు. ఒక డివిజన్ కు తక్కువ జనాభా, ఒక డివిజన్ కు ఎక్కువ జనాభా ను చూపించారు..అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు అధికారులు సహకరిస్తున్నారు.అభ్యంతరం తెలపడానికి కనీసం మాప్ లను కూడా ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్థంగా,ప్రజలకు వ్యతిరేకంగా,అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అనుకూలంగా అధికారులు మరియు ప్రభుత్వ తీరును నిరసిస్తూ , డివిజన్ల ఏర్పాటును తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆర్.ఎస్ పార్టీ తరపునశేరిలింగంపల్లి స్థానిక నాయకులతో కలిసి జి హెచ్ ఎం సి కమిషనర్ కర్ణన్ కి చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ని కలిసి డివిజన్ల ఏర్పాటుకు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి ,రోజా,అల్లావుద్దీన్,గౌస్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం నుంచి చెన్నై ట్రైన్ కు జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి భూపాతిరాజు శ్రీనివాసవర్మ

### నరసాపురంలో సందడి చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



నరసాపురం, డిసెంబర్ 15 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ )నరసాపురం నుంచి చెన్నై సెంట్రల్ వందేభరత్ ట్రైన్ సర్వీస్ ను కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ప్రభుత్వ విప్ నాయకర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం నరసాపురం రైల్వే స్టేషన్ లో లాంచనంగా ప్రారంభించారు.



రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ మంత్రులు. కనుమూరి బాపిరాజు, పీతల సుజాత, పశ్చిమగోదావరి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ,విప్ నాయకర్ కూటమి శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు.



అనంతరం ట్రైన్ ప్రారంభోత్సవ సభలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, మంత్రి నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, భీమవరం ఎమ్మెల్యే పులవర్తి అంజిబాబు, నరసాపురం నాయకర్, మాజీ మంత్రులు కనుమూరి బాపిరాజు, పీతల సుజాత,



తదితర ప్రముఖులతో కలిసి రాము వేదిక పంచుకొని ప్రసంగించారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మతో రాజకీయ ప్రముఖులతో కలిసి నర్సాపూర్ నుండి గుడివాడ వరకు వందేభారత్ రైలులో ప్రయాణించారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో వందేభారత్ రైలు గుడివాడ చేరుకోవడంతో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులతో పాటు గుడివాడ పట్టణ ప్రజలు వందేభారత్ ట్రైన్ కు స్వాగతం పలికారు.

## గతంలో అభివృద్ధి చేశాను ఇప్పుడు కూడా చేస్తాను

### సర్పంచ్ అభ్యర్థి ఆకుల భద్రప్ప



గజ్వేల్ నియోజకవర్గం, 15 డిసెంబరు 2025(నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఆకుల భద్రప్ప సోమవారం నాడు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతామని, గతంలో సర్పంచిగా పనిచేసిన అనుభవం తనకు ఉందని, సర్పంచ్ గా పనిచేసిన కాలంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచామని, సబ్ స్టేషన్, గ్రామంలో అన్ని వీధులలో సిసి రోడ్లు, వీధి దీపాలు, వైకుంఠధామం, ఫంక్షన్ హాల్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించామని తెలిపారు. గ్రామస్తుల కోరిక మేరకే సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వచ్చానని, సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామానికి అవసరమగు మౌలిక సదుపాయాలతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. గ్రామస్తులందరూ ముఖ్యంగా యువత, మహిళలు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మక్త మహబూబ్ పేట్ లో ప్రమాదకరంగా మారిన పోల్స్ పరిశీలన..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లో గల మక్తా మహబూబ్ పేట్ గ్రామంలో చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు పురాతనమై పక్కకు వంగిపోగా మరో చోట రోడ్డు మధ్యలో ఉందనీ ప్రమాదభరితంగా మారాయనీ వీటి స్థానంలో కొత్త పోల్స్ వేయాలని గ్రామస్తులు అధికారులకు పిర్యాదు చేయగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు సోమవారం రోజు గ్రామంలో పర్యటించి వాటిని పరిశీలించారు. త్వరలోనే వీటిని మారుస్తామని అధికారులు తెలిపినట్లు బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమం లోలైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్ మెన్ పవన్, జాజేరావు శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు గెలిచిన సర్పంచులకు బీఆర్ఎస్ పార్టీ భరోసా



**నేటి శుభోదయ ప్రతినిధి – 15 డిసెంబర్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మాట్లాడుతూ: "ప్రతి జిల్లాకు ఒక లీగల్ సెల్ ఏర్పాటు చేసి, గెలిచిన సర్పంచులకు పూర్తి మద్దతుగా నిలుస్తాం. కాంగ్రెస్ నాయకులు బెదిరింపులు, కేసులు పెట్టే కుట్రలు చేస్తున్నా, మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీకు రావాల్సిన నిధులు మోదీ గానీ, రేవంత్ గానీ ఆపలేరు – అది మీ హక్కు ఈ ప్రభుత్వం ఇంకా రెండున్నర ఏళ్లు మాత్రమే ఉంది తర్వాత మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది – అన్నింటికీ మద్దతుగా నిలుస్తాం ఏ సమస్య వచ్చినా పార్టీ కార్యాలయానికి వచ్చేయండి మన లీగల్ సెల్, నాయకులు అండగా ఉంటారు కేటీఆర్ గారి పిలుపు మేరకు ప్రజలతో కలిసి పనిచేసే ప్రతి సర్పంచ్‌కి మా పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను తిప్పికొడతాం**

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## కోటి సంతకాల సేకరణ పిలుపుమేరకు కాకినాడ తరలి వెళ్లిన గోకవరం మండల వైసీపీ నాయకులు





నేటిశుభోదయ-గోకవరం: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రయివేటు కరణ చేసే నేపథ్యంలో కోటి సంతకాలు కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో నాలుగు లక్షల పైగా పెట్టిన సంతకాలను కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా సమక్షంలో, మాజీ మంత్రి,మాజీ పార్లమెంట్ సభ్యులు,జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో విజయవాడ తరలింపునకు వేలాదిగా వచ్చిన కార్యకర్తలు,నాయకులు. ఈ కార్యక్రమం లో ఉభయగోదావరి జిల్లాల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ, దాసరి చిన బాబు,పాటి రాంబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,అక్షింతల రాజా, అంబటి అబ్రహం, నరాల శెట్టి నరసయ్య,తోలేటి రాంప్రసాద్, రౌతు జోగేశ్వరరావు,పి.సాయి వివేక్,నున్నం రాంబాబు, జాజుల ప్రసాద్,బిజ్జి,బత్తుల శ్రీను,పైల కళ్యాణ్, గోకాడ చిట్టిబాబు,పల్లెల నాగబాబు, కొండలు,కృష్ణ, రమణ తదితర నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాకు అంతరాయం వినియోగదారులు సహకరించగలరు

నేటి శుభోదయం ప్రతినిధి ఏటపాక: ఏటపాక మండలంలోని బుట్టాయిగూడెం సబ్ స్టేషన్ లో ది.17.12.2025 మరియు 18.12.2025 నాడు 33/11 కె.వి బుట్టాయిగూడెం సబ్‌స్టేషన్ నందు గల ఒక పవర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు చేయుట నిమిత్తం 11 కె. వి తోటపల్లి ఫీడర్‌కు సంబంధించిన అగ్రికల్చర్ రైతులకు 3 ఫేజ్ సప్లై ఉదయం గం .5.00 నుంచి ఉదయం 9.00 వరకు మరియు సాయంత్రం 4 .00 నుంచి 6.00 వరకు అలాగే 11 కె. వి వెంకటరెడ్డి పేట మరియు 11 కె. వి లక్ష్మీపురం ఫీడర్ కు సంబందించిన రైతులకు ఉదయం 9.00 నుంచి 4.00 వరకు 3 ఫెజ్ సప్లై ఇవ్వబడును. కావున విద్యుత్ అంతరాయమునకు ఈరెండు రోజులు రైతులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

## తాండూర్ మండల్ గౌతపూర్ సర్పంచ్ ఘన విజయం సాధించిన జెన్నె సృజనను సన్మానించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు...



నేటి శుభోదయ వికారాబాద్ 15 డిసెంబర్ : సోమవారం రోజున తాండూర్ మండల పర్యటనలో భాగంగా గౌతపూర్ సర్పంచ్ గా విజయం సాధించిన జెన్నె సృజన మహేష్ ను శాలువాతో సన్మానించిన పట్నం మహేందర్ రెడ్డి గారు అలాగే వీరారెడ్డి పల్లి సర్పంచ్ విజయం సాధించిన పురుషోత్తం రెడ్డికీ శుభాకాంక్షలు తెలిపిన మహేందర్ రెడ్డి గారు... ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, రామచంద్ర రెడ్డి,గడ్డలి రవీందర్,మాజీ సర్పంచ్ కేశవ్,మల్లారెడ్డి, పాల రాములు, ప్రవీణ్, శ్రీనివాస్,శ్రీశైలం, మహేందర్ రెడ్డి, నాగప్ప, నారాయణ రెడ్డి, కొంపల్లి మల్లేష్, వెంకటేష్,బీదర్ రాజశేఖర్, బిర్కెట్ రఘు, భగవాన్, అగ్గనూర్ సంకేత్, మరియు తదితరులు పాల్గొన్నారు...



# వైసీపీ ర్యాలీతో దద్దరిల్లిన బాపట్ల

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

## ప్రజా ఉద్యమం కోటి సంతకాల వినతి పత్రాలు



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 15: బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు నియోజకవర్గ సమన్వయకర్తలు బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున,బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈ ఊరి గణేష్, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికోటి అశోక్ బాబు, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ సారధ్యంలో దువ్వెత్తిన బాపట్ల లో కనీ విని ఎరుగని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జగన్మోహన్ రెడ్డిని ప్రేమించే ప్రజానీకం పీపీపీ విధానాన్ని వ్యతిరేకించే ప్రజలు రోడ్డు మీదకు వచ్చి వారి నిరసనను తెలియపరిచారు. బాపట్ల డీఎం పల్లి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి చిల్ రోడ్డు సెంటర్ వరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి

### మల్లారెడ్డిపల్లి గ్రామంలో శరవేగంగా ఆలయ నిర్మాణం



గజ్వేల్ నియోజకవర్గం, 15 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయంలో సోమవారం నాడు ఆలయ ప్రవేశ ద్వారం(గడప) ఏర్పాటు చేశారు. ఈ కార్యకమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజలో పాల్గొన్న మల్లారెడ్డిపల్లి సర్పంచ్ యాదగిరి విజయలక్ష్మి మాట్లాడుతూ తను సర్పంచ్ గా విజయం సాధించిన తర్వాత మొదటి కార్యం దేవునికి సంబంధించింది కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, రాబోవు కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యకమంలో ఉప సర్పంచ్ సంతోష సత్యనారాయణ, గురుస్వాములు కుక్కల అంజగౌడ్, పిట్ల రాజు, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, గ్రామ యువత మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఉపాధ్యాయ శిక్షణ ఫలితాలేమిటి?

**సమగ్ర శిక్ష నిధులు ఎంత ఖర్చయ్యాయి? నిష్ఠా-దీక్షా ద్వారా రాష్ట్రంలో బోధనా సామర్థ్యం ఎంత మెరుగుపడింది? 2020-21 నుంచి తెలంగాణకు సమగ్ర శిక్ష కింద ఎంత నిధులు విడుదలయ్యాయి? లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర విద్యా శాఖ మంత్రి**



న్యూ ఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణలో ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ బోధన ప్రభావం, అలాగే సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్రానికి కేటాయిస్తున్న నిధుల వినియోగంపై ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రస్తావించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండు కీలక ప్రశ్నలను లేవనెత్తారు. దీనికి కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు.

### నిష్ఠా-దీక్షాతో ఉపాధ్యాయ శిక్షణ

దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని పెంచేందుకు సమగ్ర శిక్ష అభియాన్ కింద నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ స్కూల్ హెడ్స్, టీచర్స్ హోలిస్టిక్ అడ్వాన్స్మెంట్ (నిష్ఠ) జాతీయ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. ఈ శిక్షణను దీక్ష డిజిటల్ వేదిక ద్వారా 2020 అక్టోబర్ నుంచి అందిస్తున్నట్లు, బోధనలో ఐసీటీ వినియోగం, విద్యార్థి కేంద్రిత పద్ధతులు, స్వీయ మూల్యాంకనం, పాఠ్య ప్రణాళికలు, ఇంటరాక్టివ్ కంటెంట్ వంటి అంశాలపై ఈ శిక్షణ దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 63 లక్షలకుపైగా ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిష్ఠ శిక్షణ పొందినట్లు వెల్లడించారు. ప్రాథమిక దశతో పాటు మాధ్యమిక స్థాయి ఉపాధ్యాయులకు కూడా ఈ శిక్షణను విస్తరించామని, ఫౌండేషనల్ లిటరసీ-న్యూమరసీ, ప్రీ-ప్రైమరీ (ఈసిసిఈ) రంగాలకు ప్రత్యేకంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

### తెలంగాణకు సమగ్ర శిక్ష నిధులు

సమగ్ర శిక్ష అభియాన్ కింద 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకూ తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గణనీయమైన నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. 2020-21లో కేంద్ర వాటా రూ.348.07 కోట్లు - మొత్తం వ్యయం రూ.1061.93 కోట్లు, 2024-25లో కేంద్ర వాటా రూ.988.79 కోట్లు - మొత్తం వ్యయం రూ.1691.41 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో తెలంగాణకు కేంద్రం విడుదల చేసిన మొత్తం నిధులు సుమారు రూ.3953 కోట్లు, రాష్ట్ర వాటాతో కలిపి రూ.7,100 కోట్లకుపైగా విద్యా రంగంలో ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

### నిధుల విడుదల-పర్యవేక్షణ ఎలా?

సమగ్ర శిక్ష కింద నిధుల విడుదల రాష్ట్రాల వ్యయ వేగం, రాష్ట్ర వాటా జమ, ఆడిట్ నివేదికలు, వినియోగ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా జరుగుతుందని తెలిపారు. 'ప్రబంధ్' అనే ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నామని, రాష్ట్రాలతో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పథకం సజావుగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించించారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ బలోపేతం, ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి, నిధుల సమర్థ వినియోగమే లక్ష్యంగా కేంద్ర%-%రాష్ట్ర సమన్వయంతో సమగ్ర శిక్ష పథకాన్ని ముందుకు తీసుకెళు_న్నామని కేంద్ర విద్యాశాఖ మంత్రి స్పష్టం చేశారు.

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన శివ శ్రీనివాసరావు (కె.కె)ని కలిసి, ఘనంగా సత్కరించిన రాజానగరం ఎమ్మెల్యే 'బత్తుల' దంపతులు..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా మంగళగిరిలో ప్రమాణస్వీకారం చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు (కె.కె)ని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడపా శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు.

## పొగమంచు పరిస్థితుల్లో విమానాల నిర్వహణకు సంసిద్ధత - రాజమండ్రి విమానాశ్రయంలో డ్రై రన్..




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె): శీతాకాలంలో పొగమంచు కారణంగా విమానాల ఆలస్యం లేదా అంతరాయాలు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో, రాజమండ్రి విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల అథారిటీ (ఏ.ఏ.ఐ) ఆధ్వర్యంలో శనివారం 'మాక్ డ్రై రన్' నిర్వహించడం జరిగిందని ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎన్.కె. శ్రీకాంత్ తెలియ చేశారు. డ్రై రన్‌లో రాజమండ్రి విమానాశ్రయంలోని ఏ.టి.సి,, సి.ఎం.ఎస్, ఆపరేషన్స్, ఇంజనీరింగ్, ఏ.ఆర్.ఎఫ్.ఎఫ్.,విభాగాలతో పాటు భారత వాతావరణ శాఖ, ఇండిగో ఎయిర్‌లైన్స్, అలయన్స్ ఎయిర్‌లైన్స్, ఆ.పి.ఎస్.ఎఫ్. గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీలు (జి.హెచ్.ఏ.), హెలిగో చార్టర్స్ వంటి అన్ని సంబంధిత వాటాదారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో, పొగమంచు పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రామాణిక కార్యాచరణ విధానాలు, ప్రతి విభాగం మరియు వాటాదారుల పాత్రలు, బాధ్యతలు, అలాగే ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన సమన్వయం, మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాల కల్పనపై విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా విమానాల రాకపోకలను సురక్షితంగా, సమర్థవంతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు ఈ డ్రై రన్ ఎంతో ఉపయోగపడుతుందని ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎన్.కె. శ్రీకాంత్ తెలిపారు. భారత విమానాశ్రయాల అథారిటీ ప్రయాణీకులకు సురక్షితమైన మరియు నాణ్యమైన విమానాశ్రయ సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరించి

# కార్పొరేట్లకే ప్రాధాన్యం.....

### రైతు భరోసా వెంటనే రూ.15 వేలకు పెంచాలి - ఇంద్రపాల భవాని డిమాండ్



శామీర్ పేట, డిసెంబర్ 15:**(నేటి శుభోదయ):** కార్పొరేట్, సినీ పరిశ్రమ పెద్దల మోజులో పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని విమర్శించారు. మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం నిర్వహిస్తున్న రైతు అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సినీ టికెట్ ధరలు పెంచేందుకు రాత్రికి రాత్రే జీవోలు జారీ చేస్తున్న ప్రభుత్వం, మోదా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోందని ఆమె అన్నారు. ఎన్నికల ముందు రైతు భరోసాను రూ.15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అలాగే వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలుకు పెంపు, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం వంటి హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డికి ఇంద్రపాల భవాని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సమితి ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు వస్తే ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు దావత్ అరుణ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అంబాల విష్ణు, జిల్లా కోశాధికారి చిక్కుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు. 15ఎస్ ఎమ్ పి టి 7 ఏడో విడత అన్నదాన కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్ర పాల భవాని

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లంచ్ మీటింగ్





న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: న్యూ ఢిల్లీలో సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ టీడీపీ పార్లమెంట్ సభ్యులతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటిలో లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆహ్వానం మేరకు ఢిల్లీలోని ఆమె ఇంటికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో పాటు టీడీపీ పార్లమెంటు సభ్యులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటికి రాగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంత్రి నారా లోకేష్ తో పాటు తోటి పార్లమెంట్ సభ్యులకు సాధర స్వాగతం పలికారు. ఢిల్లీలోని తన ఇంటిలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు, నాతోటీ ఎంపీ లకు భోజనానికి ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## 254 డివిజన్ లో కొత్తగా ఏర్పాటు అవుతున్న గాయత్రి నగర్



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ డిసెంబర్ 15, 2025.: టి పి సి సి ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారి సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరకంటి మస్తాన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ రోజు అల్లాపూర్ డివిజన్ లో కొత్తగా ఏర్పాటు అవుతున్న గాయత్రి నగర్ డివిజన్ 254 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విధానాలను నచ్చి చేరుతున్న 100 మంది ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలను బండి రమేష్ గారు స్వాగతం పలుకుతు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా రమేష్ గారు మాట్లాడుతు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని స్పష్టం చేశారు. అలాగే దేశంలో ఘనమైన చరిత్రగల పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ, సంక్షేమ పథకాలలో ఉచిత బస్సు, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ (పది లక్షల ఆరోగ్య భీమా), ప్రజా ప్రభుత్వం తరపున డ్వాక్రా మహిళా గ్రూపులకు పెట్రోల్ పంపులు,ఆర్టీసీ బస్సుల కాంట్రాక్టులు ప్రభుత్వం ఇస్తుంద న్నారు, రాబోయే రోజులలో అర్హులైన ప్రజలందరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇతర సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానన్నారు, కూకట్ పల్లి నియోజకవర్గం లో పాత డివిజన్ల తో పాటు కొత్తగా ఏర్పాటైతున్న 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురుతే నియోజకవర్గం లో ఇంటిగ్రాటెడ్ స్కూల్స్, విధ్యా, వైద్యం, స్థానిక సమస్యలు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజి, కమ్యూనిటీ హాల్స్ ఇతర అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టి పి సి సి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం గారు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నరసింహ యాదవ్, విట్టల్ రెడ్డి, కనకయ్య, రేష్మ, రవి ముదిరాజ్, సుంకన్న, రంగా రావు, జమీర్, రఘుపతి రెడ్డి, సప్పిడి భాస్కర్, రవి ముదిరాజ, అహమ్మద్, పల్లపు వేణు, జమీల్, రంగారావు, సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## సోమవారం మూసాపేటలోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ని కలిసిన సీనియర్ నాయకులు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ డిసెంబర్ 15, 2025.: టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ గారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సోమవారం మూసాపేటలోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిశారు. ఇటీవల జరిగిన డివిజన్ల డి లిమిటేషన్ కు సంబంధించి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వారు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డుల పునర్విభజనలో మార్పులు చేర్పుల గురించి పార్టీ తరఫున కొన్ని మార్పులు చేస్తూ వినతి పత్రం సమర్పించారు. విభజనలో శాస్త్రీయబద్ధంగా వ్యవహరించాలని ప్రజా పాలనను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ప్రభుత్వ సేవలు ప్రజలకు త్వరితగతిన అందేలా ఉండాలని రమేష్ గారు సూచించారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎం డి హుస్సేన్, డివిజన్ అధ్యక్ష్యులు కుక్కల రమేష్, సతీష్ గౌడ్, కృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో పూర్వ విద్యార్థుల

## అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



నేటిశుభోదయ-గోకవరం.: మండల కేంద్రమైన గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 ఏళ్ల క్రితం 1988-89 విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న విద్యార్థినీ,విద్యార్థులు ఉద్యోగరీత్యా,వ్యాపార రీత్యా వివిధ దేశాలలో,వివిధ రాష్ట్రాలలో స్థిరపడిన వారు ఆదివారం గోకవరం శివారు వీర్లంక పల్లి అప్పలస్వామి తోటలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో సందడి చేసి,పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను గుర్తుచేసుకొని,ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.దాసరి జ్యోతి, మెప్పెల్లి సుగుణ,యల్.చూడామణి పర్యవేక్షణలో అనేక రకాలైన ఆటల పోటీలు నిర్వహించి, ఆటపాటలతోమధురమైన స్వరంతో యాంకరింగ్ చేస్తూ ఉత్తేజపరిచార.ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం విచ్చేసిన మిత్రులకు అల్పాహారం,రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేసిన హెడ్ కానిస్టేబుల్ గంటా వెంకన్న దొర,గ్రూప్ డైనమిక్ లీడర్స్ ను గ్రూపులో ఉన్న సభ్యులు గజమాలలతో, శాలువాలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమంలోనూ,ఆట పోటీల్లో గెలుపొందిన విజేతలకు కందుల బ్రదర్స్,గంగిశెట్టి మురళి,కాకుమాని సాంబ,పాలెపు మురళి,పాలాడి శ్రీనివాసరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన గ్రూపులో ఎవరికైనా అనారోగ్యం ఏర్పడినప్పుడు, ఆర్థికపరమైన ఇబ్బందులు కలిగినప్పుడు మీరు చూపిస్తున్న ప్రేమకు,ఆర్థిక సహకారానికి అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా ఇట్టి రీతిగానే సహాయ సహకారాలు అందించాలని కోరారు.వచ్చే సంవత్సరం కూడా గుబ్బల అనురాధ, దాసరి రోజా,దాసరి మంగతాయారు,గీత ఆర్థిక సహాయంతో వచ్చే సంవత్సరం కలుసుకుంటామని తెలిపారు.

## ప్రయాణికులకు మెరుగైన వసతులు : సంస్థ ఎం డి వై నాగిరెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి సోమవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నూతన బస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా, బస్ స్టేషన్ పరిసరాలను పూర్తిగా పరిశీలించి, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవలపై సమగ్ర సమాచారం తీసుకున్నారు.విమానాశ్రయం తరహాలో ప్రయాణికులకు మెరుగైన అనుభవం కల్పించే దిశగా బస్ స్టేషన్‌లో ఉన్న టికెట్ కౌంటర్లు, ప్లాట్‌ఫారమ్‌లు, విశ్రాంతి గదులు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రమైన క్యాంటీన్ పరిసరాలు , ప్రయాణికులకు అందుబాటు ధరలలో వస్తువులను అమ్మడం, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో శుభ్రత, భద్రత, ప్రయాణికుల రద్దీ నిర్వహణ, బస్సుల టైమ్ మేనేజ్‌మెంట్‌పై డిపో అధికారులతో చర్చించారు.ప్రయాణికులతో నేరుగా మాట్లాడిన టీఎస్ఆర్టీసీ వీసీ అండ్ ఎండి నాగిరెడ్డి బస్సుల సమయపాలన, సీటింగ్ సౌకర్యం, సక్రమమైన సమాచారం అందుబాటు వంటి అంశాలపై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. రోడ్ సౌకర్యాలు ఉన్నప్పటికీ, బస్ సౌకర్యం లేని గ్రామాల వివరాలతో సమగ్ర నివేదిక తయారు చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన, ఖమ్మం జిల్లా ప్రజలకు మెరుగైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించడం టీఎస్ఆర్టీసీ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే, పండుగ కాలం, పరీక్షల సీజన్, వ్యవసాయ సీజన్ వంటి ప్రత్యేక సందర్భాలలో అదనపు బస్సులు నడపడం,ప్రయాణీకుల డిమాండ్ ను బట్టి, పుణ్య క్షేత్రాలకు తగినన్ని బస్సులను ఆపరేట్ చేయడం ద్వారా అదనపు ఆదాయం సమకూర్చుకోవడానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో టీ.జి.ఎస్.ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ సరి రాం, డిప్యూటీ రీజనల్ మేనేజర్ వి మల్లయ్య, స్థానిక డిపో మేనేజర్ ఎం శివ ప్రసాద్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎం రవీందర్, అకౌంట్స్ ఆఫీసర్, వి జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ పి సంపత్, సూపర్వైజర్ల, డిపో సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 15: నేటి శుభోదయ: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతి సందర్భంగా వికసిత భారత్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని క్వారీ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ రమావత్ శివకోటయ్య నాయక్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్తో పాటు బీజేపీ శ్రేణులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేత పోకూరి కాశీపతి మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహానుభావులలో చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తోందని, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల సేవలో ముందుండే విధంగా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ చైర్మన్ రమావత్ శివకోటయ్య నాయక్‌ను కాశీపతి అభినందించారు. అలాగే ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కందగండ్ల సుబ్బమ్మ, సీనియర్ నాయకులు బొగ్గవరపు మస్తాన్రావు, ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, ఉపాధ్యక్షుడు మారం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పులిచెర్ల, డిసెంబర్ 15,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు**

### సి హెచ్ సి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో

# ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట డిసెంబర్ 15 (బేతురంగా - నేటి శుభోదయ): సి హెచ్ సి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో ఆసుపత్రిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, డెవలప్మెంట్ యాక్టివిటీస్ పై ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ హాస్పిటల్ సూపర్నెంట్ అడ్డగిరి హరికృష్ణ చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు (ఎక్విప్మెంట్), పరీక్షలు (టెస్టులు) సమకూర్చే అంశంపై కమిటీ సభ్యులతో చర్చించి, అవసరమైతే %జూ=% ఫండ్స్ కింద డొనేషన్లు సమీకరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అదేవిధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను డిప్యూటేషన్ ద్వారా లేదా శాశ్వత భర్తీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల్లో వైద్యుల పోస్టుల భర్తీకి తగు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు యలమంచిలి వెంకటలక్ష్మీ, పద్మనాభుని కుటుంబరావు,గుడిసె నాగేశ్వరరావు మరియు హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

## "యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు" ప్రజల సహకారం అవసరం

### మునిసిపల్ కమిషనర్ డి. వేణు బాబు




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 15: నేటి శుభోదయ: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు మాచర్ల పట్టణంలోని ప్రతి పౌరుడు తప్పనిసరిగా పూర్తి సహకారం అందించాలని మునిసిపల్ కమిషనర్ శ్రీ డి. వేణు బాబు గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వే నిర్వహణ సమయంలో ప్రజలు తమకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం (క్యాస్ట్ సర్టిఫికెట్) లేదా ఆదాయ ధృవీకరణ పత్రం (ఇన్కమ్ సర్టిఫికెట్) లను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే అవసరమైన సందర్భాల్లో సంబంధిత ఓటీపీ ను తెలియజేసి సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా, పారదర్శకంగా చేరేలా చేయడం ముఖ్య లక్ష్యమని మునిసిపల్ కమిషనర్ వివరించారు. అందువల్ల ప్రతి కుటుంబం ఈ సర్వేను బాధ్యతగా తీసుకుని పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## సైబర్ క్రైమ్ అన్లైన్ యాప్ పై పూర్తి అవగాహన ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సైబర్ క్రైమ్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డబ్బును బదిలీ చేయమని, నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఎటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని అన్నారు. ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, ఫోటోలు, వీడియోల మార్పు చేయడం, మహిళలు, చిన్నారులపై ఆన్‌లైన్ లైంగిక నేరాలు వంటి అంశాలపై జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ ప్రొఫైల్ మోసాలు, డిజిటల్ వేదికల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిఐ నరేష్, ఎస్సై విజయ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




### తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు

# దంపతుల సన్మానించిన స్నేహితులు



వైరా నేటి శుభోదయ: వైరా మండలం తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులను నాగరాజు స్నేహితులు మరియు మిత్ర మండలి సభ్యులు వారి నివాసం నందు తాటిపూడి గ్రామంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా పలువురు స్నేహితులు వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, ప్రేమ్చంద్ ,గొల్లమందల విజయ్ ,పులి కృష్ణార్జున్ ,ప్రశాంత్, డేవిడ్ ,మాతంగిరాము ,సాంబతిని లక్ష్మణరావు, మణిదీప్ ,పొన్నం ప్రసాద్ తదితరులు ఉన్నారు

# గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండి

### గెలిచిన సర్పంచుల తో, రాం రెడ్డి గోపాల్ రెడ్డి,- మల్లి బాబు యాదవ్





ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ ::: ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన సర్పంచులు గతం కంటే మెరుగ్గా గ్రామాలను అభివృద్ధి చేయాలని, దాని కొరకు పూర్తిగా నిధులు సమీకరించడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దలు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్ సహకారంతో నేను, నాతో పాటు ఇంకా నాయకులు పూర్తిగా సహకరించగలరని, జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ హామీ ఇచ్చారు. రెండో విడత పోలింగ్ దశలో కొమ్మినేపల్లి, రిక్కి తండా గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయభేరి మ్రోగించిన క్రమంలో రిక్కి తండా ఉపసర్పంచ్ కు పోటీ పెరగడం వలన సోమవారం నాడు మల్లి బాబు యాదవ్ సమక్షంలో పరిమి శెట్టి సాంబయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ కొమ్మినేపల్లి, రిక్కి తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ ధరావత్ అనురాధ, గుగులోతు రమాదేవి, మరియు ఉప సర్పంచ్ లు మేకల మల్లికార్జునరావు, పరిమిశెట్టి సాంబయ్యలను, వార్డు మెంబర్ల కు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ అంటే గ్రామానికి మొదటి పౌరుడు మాత్రమే కాకుండా గ్రామానికి సంబంధించి అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలు వర్గాలకతీతంగా అందరినీ కలుపుకొని పోవాలని, వర్గాలు కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ఉండాలని మల్లి బాబు యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గుగులోతు రవి మద్దినేని రమేష్ బాబు,తోటకూరి భద్రయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, దిండిగల శబరి నాథ్, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు జన్నారపు లింగయ్య అంబడిపూడి అప్పయ్య, వార్డు మెంబర్లు భానోత్ బుజ్జి జాటోత్ కవిత, చిన్నబోయిన అరుణ ఉబ్బని నాగార్జున, పర్మిశెట్టి సాంబయ్య కురుసం రామ్మూర్తి, గుగులోతు కిషన్,గుగులోత్ మంగ్యా, మరియు గ్రామ పెద్దలు ఉబ్బని రాములు, ఉబ్బని భద్రయ్య చిన్నబోయిన కృష్ణ, కానబోయిన బిక్షం జాటోత్ రామ కురుసం రవి, లకావత్ రాములు బానోతు భీముడు, బానోత్ దేవ్ సింగ్ బానోత్ దానియా మరియు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తం : పోలీస్ కమిషనర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోస్టర్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆటోల ద్వారా మైక్ ల ద్వారా మాల్స్, రైల్వే స్టేషన్స్ బస్టాండ్, రద్దీ ప్రాంతాలలో సైబర్ నేరాలపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు ప్రజలకు అర్థమయ్యేలా రూపొందించిన సైబర్ నేరాల పోస్టర్లకు అన్ని రద్దీ ప్రాంతాలలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధనంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మోసగాళ్లు పెద్ద కంపెనీ ఐపిఓ వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆధార్ , ఫాన్ లేదా యుపిఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు.కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు. సోషల్ మీడియా, వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన ఐపిఓ ఆఫర్లను నమ్మవద్దని,ఎవరైనా ముందుగా "అడ్వాన్స్ పేమెంట్" లేదా "రిజిస్ట్రేషన్ ఫీజు" అడిగితే డబ్బు పంపవద్దని సూచించారు. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా "రోజుకు వేలల్లో లాభం", "100 శాతం రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు. మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారని, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు. విత్ డ్రా చేయాలంటే "ట్యాక్స్", "సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు. చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారని అన్నారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్ సందర్శించిన కల్లూరు ఏసిపి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వియం బంజారా మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ సందర్శించారు.బందోబస్త్ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.



## నందికొట్కూరు పట్టణంలో అమరజీవి

## శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి వేడుకలు



నందికొట్కూరు నేటి శుభోదయ..: నందికొట్కూరు పట్టణంలోని అల్లూరు రోడ్డు నందు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని.. ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణ త్యాగం చేసిన.. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీ గిత్త జయసూర్య గారు మరియు జనసేన పార్టీ సమన్వయ బాధ్యులు నల్లమల రవికుమార్,టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్. 1952 అక్టోబర్ 19న మద్రాసులో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల నిరాహార దీక్ష ప్రారంభించాడు. డిసెంబర్ 15 రాత్రి 11:23కి మైలాపూర్ బులుసు సాంబమూర్తి గృహంలో ప్రాణాలు కోల్పోయాడు. అతని త్యాగం ఫలితంగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి, భాషా ప్రాంతీయ రాష్ట్రాల పునర్విభజనకు మార్గం వేసింది... ఇంతటి గొప్ప మహా మనిషి వర్ధంతి సందర్భంగా నినాదాలతో ఘనంగా నిర్వహించారు.... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గంగాధర్ యాదవ్,కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో పాల్గొనడం జరిగింది.

## యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

**జిల్లా కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయాలని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ**




ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా – నేటి శుభోదయ) : జగ్గయ్యపేటలోని టీచర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం నందు యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 21వ తేదీన తిరువూరులో జరిగే యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.ముక్తేశ్వరరావు, ఏ.నరసింహారావు మాట్లాడుతూ తిరువూరులో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశాలకు జగ్గయ్యపేట మండలం నుండి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరడం జరిగింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జె సుధానంద్ మాట్లాడుతూ ఈ సమావేశాలకు మాజీ ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, బొడ్డు నాగేశ్వరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్ తదితరులు హాజరవుతారని తెలిపారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ... ఈ సమావేశంలో విద్యారంగా పరిణామాల మీద చర్చ, ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు, పి.ఆర్.సి, ఐఆర్, బోధనేతర పనులు తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. అనంతరం సంఘ కార్యకలాపాల నివేదికలను ప్రవేశపెట్టి ఆమోదించడం, నూతన కమిటీ ఎన్నికలు జరుగుతాయని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మునీర్ బాషా,గంగాధరరావు, సిహెచ్ఎస్ఎన్ మూర్తి, ఎల్ఎండి నాయక్, పరమేశ్వర రావు, రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**17న మూడవ విడత పంచాయతీ ఎన్నికలు**

**మూడో విడతలో ఏడు మండలాల పరిధిలో**

**168 జిపిలకు, 1372 వార్డులకు పోలింగ్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం తెలిపారు. ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఉన్న 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులకు మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు గతంలో నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించామని అన్నారు. మూడవ విడతలో ఒక జిపి, 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 168 గ్రామ పంచాయతీ లకు మొత్తం 485 మంది, 1372 వార్డులకు మొత్తం 3369 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. 2091 బ్యాలెట్ బాక్సులు, 2092 పోలింగ్ అధికారులు, 2637 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు. మూడవ విడతలో 31 లొకేషన్స్ లోని 318 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 44 వేల 283 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారని, ఇందులో లక్షా 18 వేల 900 మంది పురుష, లక్షా 25 వేల 380 మంది మహిళా, 3 గురు ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ముందుండాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లాపూర్ ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 15 : గ్రామ అభివృద్ధిలో ముందుండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ మామిడి స్వరూప,వార్డ్ సభ్యులు అక్కి వరుణ్ గౌడ్,డి.సురేందర్ రెడ్డి, చిర్ర ప్రశాంత్,చిర్ర సంతోష్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు.నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..మంచి పాలనతో ముందుకు కొనసాగాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సర్వి గారి చిన్నారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించండి

**అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన**

**చాకలిదానిగుట్ట తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 15: గ్రామాభివృద్ధికి అధికారులు సహకరించాలని షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని చాకలిదానిగుట్ట తాండ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ అన్నారు.సోమవారం నందిగామ మండలంలోని చాకలిదానిగుట్ట తాండ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ పాలకవర్గంతో కలిసి మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని అధికారులను మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. గ్రామంలో జరిగే పనులన్నిటికీ సహకరించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు శ్రీను నాయక్, నాగేష్ నాయక్,పి శంకర్ నాయక్, శ్రీను నాయక్,శాంతి శ్రీను నాయక్,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నాయకుడు రామచంద్రుడు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి



నేటి శుభోదయ న్యూస్,, ఆత్మకూరు...: నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల పరిధి లోని కొత్త రామాపురం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు రామచంద్రుడు అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నారని తెలుసుకొని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఆరోగ్యం జాగ్రత్త చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు భువనేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు 16 వార్డ్ కౌన్సిలర్ విజయ చౌదరి, గ్రామ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వీడని విక్రమార్కుడుగా అంబటి ప్రభాకర్

**అన్ని తానై..గత ఐదేళ్ల అభివృద్ధి చూసి మళ్లీ కాంగ్రెస్కే పట్టం**

**బలమైన పోటీ ఉన్నా ఎస్ బి పల్లి లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు**

**కాంగ్రెస్ విజయం కోసం మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ పకడ్బందీ ప్రణాళిక**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 15 : షాద్నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలం ఎస్బి పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు వెనుక మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ కృషిని గుర్తు చేస్తున్నారు కార్యకర్తలు. పకడ్బందీ ప్రణాళికతో ప్రత్యర్థి బలమైన వ్యక్తి ఉన్నా భారీ మెజారిటీతో గెలవడంపై అంబటి ప్రభాకర్ పకడ్బందీ ప్రణాళికే కారణం అంటున్నారు.2019 నుంచి ఐదేళ్ల సర్పంచ్ గా ఉన్న అంబటి ప్రభాకర్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తిరిగి కాంగ్రెస్కు పట్టం కట్టారని చెబుతున్నారు. ప్రత్యర్థి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధికి ఓటు వేశారని చెబుతున్నారు గ్రామస్తులు.సర్పంచ్ ఎన్నికల్లో ముందస్తు ప్రణాళిక పకడ్బందీ వ్యూహం, కార్యకర్తలును సమన్వయం చేయడంలో ప్రభాకర్ కృషి మరువలేని అని చెబుతున్నారు విశ్లేషకులు. ప్రస్తుత సర్పంచ్, మాజీ సర్పంచ్ కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని స్పష్టం చేస్తున్నారు

## బిజెపి విస్తృత ప్రచారం



ఏన్కూర్, నేటి శుభోదయం:: మూడో విడత సర్పంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ ఏన్కూరు మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ తరపున బానోత్ సుజాత కు మద్దతుగా నల్లగొండ ఇన్చార్జి ఉదయ ప్రతాప్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బి ఎన్ తండా గ్రామంలో బిజెపి జెండా ఎగరాల ని, సుజాతను ఓటర్లు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ కన్వీనర్ బండారి నరేష్, బిజెపి మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు, బొల్లి వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, ఆఉపాధ్యక్షుడు మోరబోయిన కృష్ణ , గూగులోతు రాములు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

### ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (బేతురంగా – నేటి శుభోదయ) విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మార్పణ దినం (అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి) కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి త్యాగఫలితంగానే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం లభించిందని గుర్తు చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం ఆంధ్రప్రదేశ్కు మరింత బలాన్ని ఇస్తోందని అన్నారు. పరిపాలనలో పారదర్శకతతో పాటు అభివృద్ధి–సంక్షేమాల సమన్వయంతో రాష్ట్రాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకువెళ్తున్నారని కొనియాడారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.

## అందరివాడు మన శ్రీను నాయక్

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీను నాయక్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 15: శ్రీను నాయక్ అందరివాడు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందిగామ మండల చాకలిదానిగుట్ట తండా గ్రామ 4వ వార్డ్ సభ్యునిగా 150 ఓట్ల మెజార్టీతో శ్రీను నాయక్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శ్రీను నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి చేసుకునే చక్కటి అవకాశం శ్రీను నాయక్ కు లభించిందని ఎమ్మెల్యే అన్నారు

## నూతన సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా ఘన సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్



షాద్నగర్ నియోజకవర్గ మేడి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 15 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కడంపల్లి శ్రీనివాస్ గౌడ్ నివాసంలోని నందిగామ మండల పరిధిలోని బండోనీగూడ గ్రామంలో నూతనంగా గ్రామ సర్పంచ్గా ఎన్నుకోబడిన జెట్ట కుమార్ కుర్మా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పూలమాలలు, శాలువాలతో సర్పంచ్ను సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ పనిచేయాలని, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. నూతన సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విటల్ ముదిరాజ్తో పాటు గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కన్హా శాంతివనానికి ఏ పీ సీఎం చంద్రబాబు నాయుడు రానున్నారు

**కన్హా శాంతి వనం అధ్యక్షులు దాజీతో భేటీ కానున్న ఏ పీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 15: హైదరాబాద్ సమీపంలోని షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలో ఉన్న కన్హా శాంతి వనాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు మంగళారం సందర్శించనున్నారు. రేపు ఉదయం జూబ్లిహిల్స్ లోని ఆయన నివాసం నుంచి బయల్దేరి వెళ్లనున్న సీఎం 11 గంటలకు కన్హా శాంతివనం చేరుకోనున్నారు. ఆశ్రమం అధ్యక్షులు కమలేష్ డి.పటేల్ దాజీ తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రెండు గంటల పాటు శాంతివనంలోని వెల్ నెస్ , మెడిటేషన్ సెంటర్ సహా, యోగా కేంద్రాలను ముఖ్యమంత్రి తిలకించనున్నారు. ట్రీ కన్జర్వేషన్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్ కేంద్రం, మెడిటేషన్ సెంటర్, బయోచార్ కేంద్రం, పుల్లెల గోపీచంద్ స్టేడియంతో పాటు హార్టిఫుల్ నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సీఎం సందర్శిస్తారు. అనంతరం శాంతివనం వ్యవస్థాపకులు దాజీ నివాసానికి వెళ్లనున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్ ను ఈ ఆశ్రమం కలిగి ఉంది. 8 లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పెద్దఎత్తున పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. మానవ వనరుల్ని గ్లోబల్ లీడర్లుగా తయారు చేసేందుకు ఈ ఆశ్రమం అధ్యక్షులు దాజీ నేతృత్వంలో హార్ట్ ఫుల్ నెస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లీడర్షిప్ ఈ ఆశ్రమం నిర్వహిస్తోంది. కౌశలం పేరిట శిక్షణా కార్యక్రమాలను చేపడుతోంది. కన్హా శాంతివనంలోని యోగా, మెడిటేషన్, వెల్ నెస్ సెంటర్లతో పాటు సుస్థిర వ్యవసాయ క్షేత్రాన్ని ను కూడా ముఖ్యమంత్రి సందర్శించనున్నారు. అనంతరం ఆయన హెలికాప్టర్లో బయల్దేరి అమరావతికి తిరిగి రానున్నారు.

### బీజేపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన

**నితిన్ నబిన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎం.పి. శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి..**





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): బీజేపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన నితిన్ నబిన్ ని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి సోమవారంమర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయానికి నితిన్ నబిన్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఎం.పి. శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి.. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారని బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా నూతన అధ్యక్షులకు వీరన్న చౌదరి తన శుభాకాంక్షలను, నియామకం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

## విద్యుత్తును అవసరం మేరకే వినియోగించాలి

**రాష్ట్ర విద్యుత్తు శాఖ చైర్మన్ పుల్లారెడ్డి**




విజయవాడ, డిసెంబర్ 15 (అజయ్ నారగాని – నేటి శుభోదయ ): ఎనర్జీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యుత్తును అవసరమైన మేరకే వినియోగించడం ద్వారా భవిష్యత్తు తరాలకు శక్తి వనరులను కాపాడొచ్చని రాష్ట్ర విద్యుత్తు శాఖ చైర్మన్ పుల్లారెడ్డి అన్నారు. సోమవారం శ్రీ దుర్గమల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాల, ఫిజిక్స్ డిపార్ట్మెంట్, రాష్ట్ర ఎనర్జీ కన్వర్సేషన్ మిషన్ ల సహకారంతో నిర్వహించిన ఎనర్జీ సంరక్షణ అవగాహనా ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఎన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశా మాట్లాడుతూ సేవ్ ఎనర్జీ సేవ్ ఫీచర్ అనే నినాదాన్ని ఆచరణలో పెట్టాలన్నారు. ఇళ్లల్లో అవసరమైనంత విద్యుత్తు ని మాత్రమే వినియోగించుకోవాలని, సోలార్ కరెంటు ఇళ్లల్లో వినియోగించుకుంటే విద్యుత్తు బిల్లులు తగ్గుతాయని సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీని ఇందిరా గాంధే స్టేడియం వరకు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ అవగాహన ర్యాలీలో నాగలక్ష్మి, కమలాకర బాబు, సూర్యసాయి ప్రవీణ్ చంద్, గీత, నీరజ, సలోమి,అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: ప్రమాదవ శాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన కేశంపేట మండలంలో చోటుచేసుకుంది.లింగంధన గ్రామానికి చెందిన నాగిళ్ళ విష్ణు కు చెందిన తన వ్యవసాయ పొలంలో సర్వే నెంబర్ 133/18 లో దొడ్డిలో పశువుల కోసం గడ్డిని నిల్వచేశాడు.ఆదివారం తెల్లవారు జామున సుమారు 3గంటల సమయంలో అంటుకుని పూర్తిగా బూడిద పాలయ్యాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం తెలుసుకున్న గ్రామ సీనియర్ నాయకులు,మధుసూదన్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని చూడగా అప్పటికే 80% గడ్డివాము దగ్ధమైందని తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తి గడ్డివాములకు మంటలు అంటించి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి,ఘటనకు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకుంటామని అన్నారని బాధితుడు మీడియా కు తెలిపారు...

నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
మంగళవారం - 16 - డిసెంబర్ - 2025

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం




నేటి శుభోదయ నంద్యాల న్యూస్.: ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ప్రజల నుండి నాలుగు లక్షలకు పైగా సేకరించిన సంతకాలను నంద్యాల జిల్లా హెడ్ కోటరు నుండి ర్యాలీగా డీసీఎం వాహనంలో జెండా ఊపి తాడేపల్లి ప్రధాన కార్యాలయానికి పంపించే కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి మరియు పార్టీ ముఖ్య నేతలు...!!!

**శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ...!!!**

**జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాలన్నీ పూర్తి చేయడం జరిగింది అని..**

ప్రతి గ్రామంలో ఎక్కడికి వెళ్ళినా ప్రజలు స్వచ్ఛందంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేయడం జరిగింది. అని.. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఎందుకు చేయకూడదంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీల కు,ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఉన్న భేదం ప్రైవేట్ హాస్పిటల్ లో డబ్బులు చెల్లించి వైద్యం చేపించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు వైద్యం




ఉచితంగా చేయడానికి వీలవుతుంది.. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఎందుకు చేయకూడదంటే చదువుకున్న పేద ప్రజలందరికి మెరిట్ వచ్చిన విద్యార్థులకు ఒక్క రూపాయి డొనేషన్ కట్టకుండా ఎంబిబిఎస్ సీటు వచ్చే పరిస్థితి ఉంటుంది... జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఐదు మెడికల్ కాలేజీలను పూర్తి చేయడం జరిగింది... చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి గారికి మంచి పేరు రాకూడదు అనే ఉద్దేశంతోనే మెడికల్ కాలేజీలు అన్ని కూడా పీపీసీ విధానంతో ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారు... ఈ కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రతి ఒక్క నాయకునికి,కార్యకర్తకు, కృతజ్ఞతలు తెలుపుతూ నంద్యాల జిల్లాకు సంబంధించి ఏడు నియోజకవర్గాలలో ప్రజల నుండి సేకరించిన నాలుగు లక్షల కు పైగా సంతకాలను తాడేపల్లి ప్రధాన కార్యాలయానికి శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి మరియు ఇతర నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్య నేతల ఆధ్వర్యంలో సంతకాలను డీసీఎం వాహనంలో జెండా ఊపి సాగనంపడం జరిగింది... ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ,నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి ,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,ఎమ్మెల్సీ ఇషాక్ భాషా ,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపి రెడ్డి ,నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందడుగు

### తొమ్మిది రేకుల గ్రామ సర్పంచ్ బీసా కవిత కరుణాకర్ రెడ్డి



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: పేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో సోమవారం సర్పంచ్ బీసా కవిత కరుణాకర్ రెడ్డి అధ్వర్యంలో గ్రామ ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు .గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న ఓహెచ్ఆర్ నుండి ఫ్లో అవుతున్న నీరు గుంతలు నిండి రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్, మూడు రోజుల్లోగా సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్, ఉప సర్పంచ్ ఉద్దువత్ రవి నాయక్, వార్డు సభ్యులు లచ్చి రాం నాయక్, కావలి వసంత సత్తయ్య, పొగుల నర్సింలు, పొగుల నరేష్, కందెన సంతోష్ శివయ్య, గుత్తి చంద్రయ్య, నాగిళ్ల ప్రేమలత యాదయ్య తో పాటు గ్రామస్తులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, గుత్తి రంగయ్య, భీమ్ రెడ్డి సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బీసా గోవర్ధన్ రెడ్డి, ఏనుముల పాండురంగారెడ్డి, కానుగుల చెన్నయ్య, నాగిళ్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి నాంది పలుకుతున్న నూతన సర్పంచ్‌కు అభినందనలు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకత్వం ప్రతి గ్రామానికి అవసరమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ప్రతి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఇదే విధంగా గ్రామాభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షించారు

## సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధ్యమే

### షాద్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు

### కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామ సర్పంచిని

### దయానంద్ గుప్తాను సన్మానించిన ఆర్యవైశ్య సంఘము సభ్యులూ





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 15 : మన సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని షాద్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ దయానంద్ గుప్తాను షాద్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంకల్పబలంతో ఏదైనా సాధించవచ్చు అని మరోసారి నిరూపించారు.ఎవరైనా ఈ ప్రజాక్షేత్రంలో సేవ చేస్తే వారికి మంచి గుర్తింపుతోపాటు ప్రజల దీవెనలు ఉంటాయని దయానంద గుప్తా నిరూపించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా అక్రమ మట్టి తోలకాలు

### ట్రాక్టర్ల నెంబర్ ప్లేట్లపై నెంబర్ కూడా కనిపించని వైనం

### అధికారులకు దొరక్కుండా జాగ్రత్తలు పడుతున్న మట్టి అక్రమ రవాణా దారులు

### అధికారులు మట్టి మాఫియాని అడ్డుకుంటారా లేదా వేచి చూద్దాం.?



బోనకల్, నేటి శుభోదయ :: మండల పరిధిలోని మట్టి మాఫియా అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అక్రమార్జనకు అలవాటుపడ్డ ఈ అక్రమార్కులు రాత్రింబవళ్లు తమ దందా కొనసాగిస్తున్నారు. ఒక ట్రక్కు ఎర్రమట్టిని 1500 నుండి 2000 వరకు అమ్ముకుంటున్నారు. సహజ వనరులను కొల్లగొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మండల పరిధిలోని చిరునోమల ,లక్ష్మీపురం గోవిందాపురం ప్రాంతాల నుండి ట్రాక్టర్లు, టిప్పర్లతో అక్రమ మట్టి తోలకాలు జరుపుతున్నప్పటికీ అధికారులకు మాత్రం చీమకుట్టినట్టైనా లేదు. మట్టి తోలకాలు ఇంత బహిరంగంగా జరుగుతున్నప్పటికీ గ్రామాల్లో ఉన్న గ్రామ పరిపాలన అధికారులు కూడా



తమకేమీ తెలియదు అన్నట్టుగా వ్యవహరించడం గమనార్హం. మట్టి తోలకాలు జరపాలంటే మైనింగ్ అధికారుల నుండి అనుమతి తీసుకోవాలన్న విషయాన్ని మట్టి తో లకం దారులు ఎప్పుడో మరిచారు. అసలు అధికారులు పట్టుకుంటారన్న భయం అక్రమార్కుల్లో ఇసుమంతైనా కనిపించడం లేదు. ట్రాక్టర్లతో రాత్రింబవళ్లు మండలంలోని ప్రైవేట్ వెంచర్లకు అక్రమంగా మట్టిని తరలిస్తూ మట్టి మాఫియా దారులు తమ జేబులను నింపుకుంటున్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ల ట్రక్కులపై నంబర్ ప్లేట్లపై నంబర్లు సరిగ్గా కనిపించకుండా, అధికారులకు దొరక్కుండా జాగ్రత్తలు తీసుకోవడంలో వీళ్లు దిట్ట. అక్రమ తోలకాల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి మట్టి మాఫియా దారులకు మరింత ధైర్యాన్ని ఇచ్చిందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తును వీడి మట్టి మాఫియాని అడ్డుకుంటారా? లేదా? అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బిఆర్ఎస్ కూటమి ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

### సన్మానించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



బోనకల్ , నేటి శుభోదయ : : మండలంలోని బిఆర్ఎస్ కూటమి సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లకు మండల కేంద్రంలోని గుండపు లేని సుధాకర్ రావు నివాసంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా బిఆర్ఎస్ కూటమి తరపున గెలిచిన ప్రజాప్రతినిధులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గెలిచిన ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడాలని, ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో టిఆర్ఎస్ కూటమి సత్తా చాటాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత బోనకల్ ఉపసర్పంచ్ బానోత్ కొండ, టిఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, కొనకంచి నాగరాజు, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్ మదర్ సాహెబ్, తోటకూర అనంత రాములు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలోఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి

### నివాళులు అర్పించిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు



వైరా నేటి శుభోదయ: వైరా పట్టణం మండల కేంద్రంలో అమరజీవి, పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమావిశ్వేశ్వరరావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు వారి త్యాగ ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని నేటి తరాల వారు ఆశయాలను స్మరించుకొని సమాజసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లికిరణ్ మాట్లాడుతూ. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం సాధించి అమరుడయ్యారని అలాంటి మహోన్నతమైన వ్యక్తి త్యాగం వల్లే మనకి ప్రత్యేకమైన రాష్ట్రం వచ్చింది అలాంటి అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. వైరా మండల ఆర్యవైశ్య మహాసభ తరపున ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ ఘనంగా ఈ కార్యక్రమములో పాల్గొని నివాళులర్పించారని తెలిపారు. , ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు ,నూకలశ్రీనివాసరావు శ్రీ కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లిసత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, అనుమోలు భాస్కరరావు, గ్రంధి లక్ష్మీ నర్సయ్య, కొత్తూరి రమణ , మోరిశెట్టి జనార్ధన్, నూకల ప్రసాద్, కొల్లా రాంబాబు, యాంట్రపూడి శివశంకర్ ,ధారా వెంకట కృష్ణ ,చల్లా వెంకట రమణ ,మిట్టపల్లి విజయ్ ,సముద్రాల మురళి ,బోనాల నికిల్ ,భువనగిరి సతీష్, విశ్వేశ్వరరావు, వజినేపల్లిరవి , మిట్టపల్లి మహాలక్ష్మినూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ రాయల రోజా బొగ్గవరపుసునీత మిట్టపల్లి రాజ్యలక్ష్మి గజ్జల మణి రంగా సుశీల నూకల వాణిశ్రీ ,అనుమోలు కుమారి,కోదుమూరి భాగ్యలక్ష్మి, మిట్టపల్లి మహాలక్ష్మి ,కొణతం గీత ,మిట్టపల్లి పద్మజ, మిట్టపల్లి నాగేంద్రబాబు, మిట్టపల్లి నాగభూషణం, ఖాజా కృష్ణ మూర్తి పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం, రాజనీతి శాస్త్రం మరియు తెలుగు విభాగాల ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని



పురస్కరించుకొని 'ఆత్మార్పణ దినం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రత్నమాణిక్యం విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుచున్న అన్యాయాన్ని సహించలేక, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 1952 అక్టోబర్ 19న నిరాహార దీక్ష ప్రారంభించి 1952 డిసెంబర్ 15న మరణించడంతో 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ అప్పన్నమ్మ మాట్లాడుతూ జెవిపి కమిటీ 1948లో భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని వ్యతిరేకించిందని, పొట్టి శ్రీరాములు మరణానంతరం ఫజల్ ఆలీ కమిటీ భాషా ప్రయోక్త రాష్ట్రాలకు ఆమోదం తెలిపిందన్నారు. తెలుగు విభాగాధిపతి కె లక్ష్మీ ప్రసన్నకుమారి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం కేవలం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మాత్రమే గాక, అది తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి, భాషా చైతన్యానికి ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎమ్ శేఖర్, డాక్టర్ వై పద్మ,డాక్టర్ కె శకుంతల,జిసాయికుమార్,ఆర్ మౌనిక,బి శ్రీనివాసరావు,ఎన్ ఆనంద్, ఎమ్ నాగమోహన్రావు, కె కీర్తి, ఆర్ కిరణ్మయి, తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్‌ను యధావిధిగా కొనసాగించాలి




రాజేంద్రనగర్ నేటి శుభోదయ: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ లో పలు కాలనీలను కలుపడం ద్వారా తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డీలిమిటేషన్ లో భాగంగా నూతనంగా ఏర్పరచిన అత్తాపూర్ డివిజన్ లో సులేమాన్ నగర్ డివిజన్ కు చెందిన మీరాలం ట్యాంక్, సెట్విన్ కాలనీ, కిషన్ బాగ్ ప్రాంతాలను కలపడం ద్వారా అత్తాపూర్ డివిజన్ వాసులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. అత్తాపూర్ డివిజన్లో ఉండే స్థానిక నాయకులకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోతుందన్నారు. కావున అత్తాపూర్ డివిజన్ ని యధావిధిగా కొనసాగించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, మల్లారెడ్డి, కొమురయ్య, వనం శ్రీరామ్ రెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆదర్శనీయుడు

### మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్త



రాజేంద్రనగర్ నేటి శుభోదయ : అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శనీయుడని మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ లోని శ్రీ వాసవి భవన్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యాక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఓరుగంటి భద్రయ్య గుప్తా, యువజన సంఘం ప్రెసిడెంట్ గుడిపల్లి శేఖర్ గుప్తా, రాజేంద్రనగర్ మండల్ సంఘం ప్రెసిడెంట్ వనమాల సురేష్ గుప్తా, చిగుళ్ళపల్లి సతీష్ గుప్తా, చెవ్వా వెంకటేష్ గుప్తా, గోవింద్ జగదీష్ గుప్తా, పాండు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ లో కాలుపొద్దు

### పిట్టల దయానంద్



రాజేంద్రనగర్ నేటి శుభోదయ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ లో కలుపడం పట్ల యూత్ కాంగ్రెస్ లీడర్ పిట్టల దయానంద్ స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ లో కలపడం జరిగిందన్నారు. శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ లో కలపడం సబబు కాదన్నారు. గతంలో రాజేంద్రనగర్ డివిజన్ లో ఉన్న మాదిరిగానే శివరాంపల్లి గ్రామాన్ని ఉండనివ్వాలని ఆయన అన్నారు. ఈ మేరకు రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### దేశవ్యాప్తంగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యం

### ఆంధ్ర ప్రదేశ్ లో ఇప్పటి వరకూ 1లక్షకు పైగా యువతకు శిక్షణ

### ఏలూరు జిల్లాలో 54 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి సమాధానం



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: స్కిల్ ఇండియా మిషన్ ద్వారా యువత కోసం దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటు వివరాలు కోరుతూ లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ?భారత ప్రభుత్వ స్కిల్ ఇండియా మిషన్ (ఎస్ ఐఎం) కింద స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ(ఎం ఎస్ డిఈ ) పలు పథకాల ద్వారా ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పిఎం కేవివై ), జన శిక్షణ్ సంస్థాన్ (జేఎస్ఎస్), నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్స్ స్కీం (ఎన్ ఏపిఎస్ ) మరియు క్రాఫ్ట్స్ మెన్ ట్రైనింగ్స్ స్కీమ్ (సిటిఎస్ ) అంటే వివిధ పథకాల కింద నైపుణ్యాభివృద్ధి కేంద్రాల విస్తృత నెట్వర్క్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా అన్ని రాష్ట్రాల్లోనూ నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భారత దేశంలోని యువత భవిష్యత్తులో పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్యాలతో సర్వసన్నద్ధం అయ్యేలా చేయడం స్కిల్ ఇండియా మిషన్ (ఎస్ ఐఎం ) యొక్క ఉద్దేశ్యం అన్నారు. మారుమూల మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. స్థానిక నైపుణ్య అవసరాలను గుర్తించడం మరియు గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్రాలకు శిక్షణ లక్ష్యాలను కేటాయించడం కోసం జిల్లా నైపుణ్య కమిటీలు (డిఎస్సిఎస్ ) ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పిఎం కేవివై కింద గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రభుత్వ విద్యాసంస్థల్లో నైపుణ్య కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చెప్పిన మంత్రి, అదేవిధంగా భారత ప్రభుత్వం నుండి 100 శాతం గ్రాంట్ తో రిజిస్టర్ సొసైటీలు, ఎన్జీవోల ద్వారా లబ్ధిదారుని ఇంటి వద్దే అనధికార రీతిలో నైపుణ్య శిక్షణ అందించటం లక్ష్యంగా జేఎస్ఎస్ పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లలో పిఎం కేవివై కింద లక్షకు పైగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఏలూరు జిల్లాలో 54 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620